ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, జూన్ 4, 2009

13 వ శా. స. I స. వాల్యూం -- I నంబరు -- 2

సంవత్సరము - 1931, జ్యేష్ఠం - 14

**THURSDAY, THE 4th JUNE, 2009**

**13 L.A. I S. VOL-- I No. - 2**

14 - Jyeshtha, 1931 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| తాత్కాలిక సభాపతి | : | శ్రీ జె.సి. దివాకర రెడ్డి |
| సభాపతి | : | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ టి. రామచందర్<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ జి.ఎల్. నర్సింహారావు<br>శ్రీమతి వి. ప్రభ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పదమూడవ శాసనసభ)

(మొదటి సమావేశము : రెండవరోజు )

గురువారము, జూన్ **4, 2009**

సభ ఉ. గం. **10.30** లకు ప్రారంభమైనది

( గౌ. తాత్కాలిక సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

4.6.09

# విషయ సూచిక

1. ఎన్నికైన సభ్యుల ప్రమాణము లేక ప్రతిజ్ఞా స్వీకారము
**2.** సభా కార్యక్రమము
(ప్రమాణపత్రంలో లేని విధంగా ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులను గురించి)
3. సభాపతి ఎన్నిక
4. ప్రకటన
1. సభా వ్యవహారముల సలహా కమిటీ సభ్యుల నియామకము గురించి
2. తెలుగుదేశం పార్టీని ముఖ్య ప్రతిపక్ష పార్టీగా గుర్తించుట గురించి

---------

## ఎన్నికైన సభ్యుల ప్రమాణము లేక ప్రతిజ్ఞా స్వీకారము

MR. SPEAKER (PRO-TEM): Yesterday, some of the Members have remained unattended. They are now requested to take oath. Secretary will call them one by one.

## సభా కార్యక్రమము

## (ప్రమాణపత్రంలో లేని విధంగా ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులను గురించి)

(The following Hon'ble Members have been administered Oath)

| S.No. | Name of the Member | Constituency | Language in which Oath was taken |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 01. | Sri S. Vijayaramaraju | Pathapatnam | (T) |
| 02. | Sri D. PrasadaRao | Srikakulam | (T) |
| 03. | Sri D. Chandrasekhar Reddy | Kakinada | (T) |
| 04. | Sri C.K. Jaya Chandra Reddy | Chittoor | (Absent) |
| 05. | Sri V. Jogeswara Rao | Mandapeta | (T)) |
| 06. | Sri K. E. Krishna Murthy | Dhone | (Absent) |
| 07. | Sri D. Krishna Das | Narasannapeta | (T) |
| 08. | Sri M. Maheedhar Reddy | Kandukur | (T) |
| 09. | Smt. T. Manemma | Musherabad | (T) |
| 10. | Sri K. Murali Mohan | Rajam (SC) | (T) |
| 11. | Sri T. Prakash Goud | Rajendranagar | (Absent) |
| 12. | Smt. B. Satyavathi | Amadalavalasa | (T) |
| 13. | Sri K. Sudhakar | Madaksira (SC) | (Absent) |
| 14. | Smt. Paritala Sunithamma | Raptadu | (Absent) |
| 15. | Sri K. Venkata Prasad | Kadiri | (Absent) |
| 16. | Sri Venkata MadhusudhanaRao | Tadepalligudem | (Absent) |
| 17. | Sri G. Venkata Seeta Ramanjaneyulu | Vinukonda | (T) |

-----------------------------------------------------------------------------------------------------------------

SRI P. ASHOK GAJAPATHI RAJU(Vizianagaram): Yesterday we have mentioned in the House and you have assured us that you would give your Ruling.

మిస్టర్ స్పీకర్ ప్రోటెమ్ : అశోక్ గజపతి రాజు గారు నిన్న రెయిజ్ చేసిన పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంశం కరెక్టు గానే ఉంది. ప్రమాణ పత్రంలో లేని మాటలను, పదాలను 19మంది గౌరవ సభ్యులు వాడినట్లు తెలిసింది. వారు మరోమారు ప్రమాణ స్వీకారం చేయాలని కోరుతున్నాను.

డా. జయప్రకాష్ నారాయణ్ (కూకట్‌పల్లి) : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ అశోక్ గజపతి రాజు గారు లేవనెత్తినటువంటి అభ్యంతరమే మొన్న జరిగిన మంత్రి వర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో కూడా జరిగింది. రాజ్యాంగంలోని 144 అధికరణ ప్రకారం, ప్రతి మంత్రి రాజ్యాంగంలోని మూడవ షెడ్యూల్ ప్రకారంగా ఉన్న ప్రమాణ పత్రం ప్రకారం ప్రమాణం చేయాలి. మంత్రి వర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆనాడు నేను హాజరయ్యాను. కొంత మంది సభ్యులు 'తల్లిదండ్రుల సాక్షిగా'', ''నియోజకవర్గ ప్రజల సాక్షిగా'' అని ప్రమాణం చేశారు. దీని వల్ల ఔచిత్యం భంగం అవుతోంది. ముఖ్యమంత్రి గార్ని మీ ద్వారా కోరేదేమంటే, గవర్నర్ గారిచే మరోసారి వారితో ప్రమాణ స్వీకారం చేయిస్తే, రేపు ప్రొద్దున వీరు సంతకాలు పెట్టే ఫైల్స్‌కి ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఈ సభలో ఎందుకు చెప్పాల్సిన అవసరం వచ్చిందంటే, వారు ఈ సభకి కూడా ఉమ్మడిగా బాధ్యులు. కాబట్టి, దీనిపైన తమరు రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ప్రోటెమ్ : ఇది మన సభకు సంబంధించిన విషయం. అది గవర్నర్ గార్కి సంబంధించిన విషయం. వారు ఆలోచించుకోవాలి. ఇక్కడ నుండి గవర్నర్ గార్కి ఇంకొక రకంగా చెప్పడం సరైంది కాదని నా భావన.

డా. జయప్రకాష్ నారాయణ్ : అధ్యక్షా, ఈ సభలో వారు మంత్రులుగా ఉన్నారు. వారు ఈ సభకి బాధ్యులుగా ఉంటారు.

SRI P. ASHOK GAJAPATHI RAJU: My submission to the Chair is very simple. నిన్న తమరి దృష్టికి వచ్చినది కరెక్ట్. ఆర్టికల్ 193 ప్రకారం తమరి దగ్గర ప్రమాణం చేసిన తరువాత సభ్యులు మీ దగ్గరకు వస్తారు. రావడానికి కారణం ఏమిటంటే, You are inviting us to take our seat in the House. తమరి దగ్గర ఇట్లా ప్రదర్శన చేసినప్పుడు సంతకం పెడతాము. ఆ సంతకం ఏమిటి ? We have accepted the seat in the House. If you accept seat in the House without a proper swearing in, Article 193 demands a penalty. Corrective procedures are given in Article 193 of the Constitution of India. ఈ విషయాలన్నీ తమరు నిన్న సభ్యులకు అందజేసిన పుస్తకాల్లోనే ఉన్నాయి. నేను రచించినవి కావు. సమావేశాలకు హాజరయ్యే సభ్యులకు రూ.500ల చొప్పున ప్రతి రోజు భత్యం ఇచ్చేవిధంగా ఆర్టికల్‌లో ఉంది. దయచేసి అది చేయకపోతే, రాజ్యాంగంపైన తమరు తీసుకొన్న ప్రమాణం కూడా తమరు అమలు చేయడం లేదన్నట్లు ఔతుంది.

మిస్టర్ స్పీకర్ ప్రోటెమ్ : ఇది, ఎవరూ ఉద్దేశ్య పూర్వకంగా రాజ్యాంగాన్ని ఉల్లంఘించేలా చేసింది కాదు. అందువల్లే మరోసారి వారు ప్రమాణం చేస్తున్నారు. కాబట్టి, ఈ అంశాన్ని సాగదీసే ఆలోచన చేయకండి. ఈ విషయానికి ఇంతటితో ఫుల్ స్టాప్ పెడితే మంచిది.

శ్రీ కె. రోశయ్య : గౌరవ నీయులైన అశోక గజపతిరాజు గారు కాన్‌స్టిట్యూషన్‌ని కోట్ చేసి చాలా చక్కగా చెప్పారు. అందరం ప్రతి నిత్యం దాన్ని అనుసరిస్తే మంచిది. శాసన సభ సమావేశాలు నియమ నిబంధనల ప్రకారం ఉదయం గం. 8.30ని.లకు క్వశ్చన్ అవర్‌తో ప్రారంభం కావాలి. వారు ఈ మధ్య

సభలో సభ్యుడిగా లేరు. కాబట్టి, గత సమావేశాల్లో ప్రాక్టికల్‌గా ఎట్లా జరిగింది వారికి తెలుసు అని అనుకోను. రేపటి నుండి లేకపోతే ఈ క్షణం నుండే రూల్స్, కాన్‌స్టిట్యూషనల్ ప్రొవిజన్స్ ఏవిధంగా చెపితే వాటి ప్రకారంగా నడుచుకోడానికి ప్రభుత్వం సర్వదా సిద్ధంగా ఉంటుంది. మేము కట్టుబడి ఉంటాము. మీ వైపు నుండి కూడా అటువంటి గెశ్చర్ వస్తే సభా కార్యక్రమాలకు హుందాతనం వస్తుంది. గౌరవ ప్రదంగా ఉంటుంది. ప్రజలు హర్షిస్తారు. ఈ విషయమై ఆలోచించాలని కోరుతున్నాను.

ఉ.10.50

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా! ఇది ఒక ప్రమాణ స్వీకారానికి సంబంధించి, రాజ్యాంగ బద్ధంగా వున్నటువంటి నియమానికి సంబంధించిన విషయం. దీని విషయంలో సభ్యులు తమ అనుమానాన్ని గురించి అడిగినప్పుడు ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. కాని అలాకాకుండా మళ్లీ అప్పుడే ప్రభుత్వం ప్రారంభం గాక ముందే ఎదురుదాడి ప్రారంభించింది. ఈ రకమైన వ్యవహారంతో గత ఐదు సంవత్సరాలుగా శాసన సభ సజావుగా జరగలేదనే విషయం ప్రభుత్వం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం వుంది. ఎందుకంటే , రాజ్యాంగ బద్ధమైన విషయం యిది. నిన్న ఈ విధంగా ఒకరు ప్రమాణ స్వీకారం చేశారు. మరి మీరు ఆ విధంగా వారు చేసినప్పుడు వెంటనే, స్పీకరుగా వున్న మీరు గాని, ఆఫీసర్లుగాని, ప్రభుత్వం గాని వారు ఆ విధంగా చేయడం తప్పు అని చెప్పినట్లైతే మిగతా 18 మంది ఆ విధంగా చేయకుండా వుండే వారు కదా అలాకాకుండా మీరు ఆ రకంగానే కంటిన్యూ చేశారు. అందుకే మిగతా వారు కూడా తప్పు చేశారు. ఇప్పు.డు తప్పు జరిగింది. కాబట్టి దానిని సరిదిద్దుకోవాలని చెప్పడం కూడా తప్పా అధ్యక్షా? చట్టం, రాజ్యాంగం యొక్క నియమం అది. ప్రజా సమస్యలు లేవనెత్తుతున్నపుడు, ఉద్యమాలు చేసినపుడు దాన్ని కూడా దీనికి వర్తింపజేస్తామంటే ఎట్లా అధ్యక్షా?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, బహుశా వారు నిన్న సభలో ఉన్నారో లేదో నాకు తెలియదు. అశోక్ గజపతి రాజు గారు లేచి ఒక మాట చెప్పగానే గవర్నమెంటు మౌనంగా వూరుకోవచ్చు. తమరు జవాబు చెబితే సరిపోతుంది. కాని స్పోర్టివ్‌గా తీసుకుని, రాజ్యాంగంలో నిర్వచించిన ప్రకారంగా ఫార్మాట్‌లో ప్రమాణ స్వీకారం చేయాలని వారు గుర్తు చేశారు. ఇమీడియెట్‌గా గవర్నమెంటు తరపునుంచి హుందాగా లేచి, అలాగే చేయాలి, సార్, తప్పు జరిగింది అని మేము చెప్పాము. వేరే ఏమీ చెప్పలేదు. ఈవేళ మాట్లాడింది ఏమిటి? రాజ్యాంగ బద్ధంగా నడుచుకుందాం. ఎవరు కాదంటున్నారు? రాజ్యాంగం కింద శాసన సభలో ఎలా ప్రవర్తించాలో వాటికి రూల్సు కూడా వుంటాయి. అది కూడా మేం చెబితే అది ఎదురు దాడా? సార్, వారు అనేది నాకర్థం కావడం లేదు, ఏమిటి యిది? కిషన్ రెడ్డి గారు బహుశా వన్ ప్లస్ వన్ ఇద్దరొచ్చారు. వారిద్దరూ సభను మొత్తంగా ఫర్ గ్రాంటెడ్ గా తీసుకుంటే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ ప్రొటెమ్ : ప్లీజ్ సిట్ డౌన్. మీరు చెప్పారు, వారు చెప్పారు.

శ్రీ కె. రోశయ్య : మేము తమరి ఆదేశాలను శిరసావహించి, కార్యక్రమాలను నడపడానికి నియమ నిబంధనల ప్రకారం నడవడానికి సిద్ధంగా వున్నాము. ఈ విషయాన్ని మరొకసారి పునరుద్ఘాటిస్తున్నాను. కిషన్ రెడ్డి గారికి కూడా మనవి చేసేదేమిటంటే, మేమే కాదు, మీరు కూడా దయచేసి సహకరించండి. స్పీకరు గారు కూర్చోండి అంటే దయచేసి కూర్చోండి. దయచేసి కూర్చోడానికి ప్రయత్నం చేద్దాం. అంతే గాని, చెబితే చెప్పారు, మేము నుంచునే వుంటాం అంటే అది పద్ధతి కాదు. సార్, నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఈ

ప్రభుత్వం ఏర్పడిన రోజునే ప్రతిపక్షాలందరి సహకారం కూడా చిత్తశుద్ధితో కోరాము. శాసన సభ కార్యక్రమాలు హుందాగా నడుపుకుందామని కోరాము.

( శ్రీ జి. కిషన్ రెడ్డి నుంచి అంతరాయం)

సార్, పాత కోణంలో ఏమీ మార్పు వచ్చినట్లు కనబడటం లేదు. ఈ రన్నింగ్ కామెంటరీ లేమిటండీ? మొదటి రోజూ సంగీతమేనా? నేను మనవి చేస్తున్నాను, మేము అందరినీ కలుపుకుని సభను హుందాగా నడుపుకుందామని, ప్రజా సమస్యలు ప్రధానంగా చర్చకు వచ్చేదానికి ప్రయత్నం చేస్తున్నాము. మీరు కూడా సహకరించడని కోరుతున్నాను. కిషన్ రెడ్డి గారు కూడా ఎక్కువగా సహకారం చేయాలి. వారికి ఎలాట్ అయిన టైమెంత? అలాగే మిగతా వారు కూడా. ప్రభుత్వం కూడా ప్రజల విశ్వాసాన్ని చూరగొని వచ్చినటువంటిది. ప్రజలకు జవాబుదారీ వున్నటువంటి ప్రభుత్వం ఇది. ప్రజా సంక్షేమం కోసం కార్యక్రమాలు చేయవలసిన ప్రభుత్వం. కనుక మా బాధ్యత మాకు తెలుసు. దయచేసి మీరు కూడా సహకరించమని కోరుతున్నాం.

( శ్రీ జి. కిషన్ రెడ్డి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ ప్రోటెమ్ : కిషన్ రెడ్డి గారూ, వినండి. I have given ample time. I have already given an opportunity to you. Please sit down. కిషన్ రెడ్డి గారూ నేను చెప్పేది ఒక నిమిషం వినండి. ఇది నిన్న జరిగినటువంటి సంఘటన. కేవలం కాకతాళీయంగా జరిగింది. వారు ఉద్దేశ పూర్వకంగా చేసిన తప్పిదం కాదు. వారికి వున్న భక్తి శ్రద్ధలను ఎక్స్‌ట్రా గా ఎక్స్‌ప్రెస్ చేయడానికి ఎక్స్‌ట్రాగా కొన్ని పదాలను వాడటం జరిగిన మాట వాస్తవం. దానిని ఎవరూ కూడా ఇక్కడ సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం లేదు. నిన్న అపోజిషన్ సైడు నుంచి వచ్చిన సజెషన్‌ను ఇటువైపు ప్రభుత్వం నుంచి వాలంటరీగా నేను అడగకనే వారంతట వారు చేశారు. నిన్న జరిగింది తప్పు, ఈవేళ దానిని సరిదిద్దుకుందామని కూడా చెప్పారు. ఈవేళ దానిని సరిదిద్దుకున్నాము. అంతేగాని, మీరు ప్రతిదానికీ ఏదో వాదనకి దిగితే ఎలా? స్పోర్టివ్‌గా తీసుకోవాలి. ఫస్ట్‌డే. Please listen to me. పద్ధెనిమిది మంది సభ్యులున్నారు. వాళ్లందరినీ ఓత్ తీసుకోనివ్వండి.

(ఇంటరప్షన్)

అది అయిపోనివ్వండి. దీనికి ఇంతా? సభా గౌరవాన్ని అందరూ కాపాడవలసిన బాధ్యత కలిగి వున్నాము. టైమ్ సేవ్ చేయాల్సిన బాధ్యత ఇటువైపు, అటువైపూ కూడా వుంది. ఇక్కడ ఏం జరిగిందని వాదనలు ప్రతివాదనలకు దిగుతున్నారు? అది నాకైతే అర్థం కావడం లేదు. దయచేసి ఇంతటితో స్టాప్ చేయండి.

సెక్రటరీ గారూ, దయచేసి వాళ్ల పేర్లు పిలవండి. No, I will not allow anybody. ఎవరూ కూడా పరుషమైన పదాలు వాడలేదు. స్పోర్టివ్‌గా తీసుకోవాలి. అలా తీసుకోకపోతే దీనితోనే రోజంతా సరిపోతుంది. I won't allow. Sorry. సెక్రటరీ గారూ, please call the names. కిషన్ రెడ్డి గారూ, మీరు వాదన కావాలనుకుంటే బయటకు పోయి పెట్టుకోండి. No, sorry. ఏవీ రికార్డుల్లోకి పోవలసిన అవసరం లేదండి. It will not go into the records.

( శ్రీ జి. కిషన్ రెడ్డి నుంచి అంతరాయం)

మీ హక్కు సరైనదైతే దానికివ్వవచ్చు. మీకు హక్కు లేదని నేను అనను గానీ, ఇలాంటి వాదన ఏమిటండీ ఇది? స్పోర్టివ్‌గా తీసుకోవాలి, నవ్వుకోవాలి. సంతోషపడాలి. Now please sit down. వారికి చెబితే వారు కూర్చున్నారు.

కిషన్ రెడ్డి గారూ, డౌంఛిష్టూ ఛీజీఛ్చిఖ్టఱఝట్టాఝీ ఇఝ్చీజీట. మీరు రెండవ మారు శాసన సభ్యులుగా అయిన వారు. మీరు ఛెయిర్‌ను ఆర్డరు చేయలేరు. Please sit down.

( శ్రీ జి. కిషన్ రెడ్డి నుంచి అంతరాయం)

వారు చెప్పింది సంఖ్య. తెలుగుదేశం వారు తొంభయ్ రెండు మంది ఉన్నారని సంఖ్య చెప్పడమో, కాంగ్రెస్ వారు నూట యాభయ్యారు మంది ఉన్నారని చెప్పడమో, కమ్యూనిష్టులు ఇంతమంది ఉన్నారని చెప్పడమో, బీజేపీ వారు ఇంతమంది ఉన్నారనో చెబితే is it wrong? I don't think there is anything wrong in that. ఆయన లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రి. I have to give opportunity to him. First I have to give opportunity to the Hon'ble Chief Minister. Then, second to the Minister for Finance & Legislative Affairs.

ఉ.11.00

మిస్టర్ స్పీకర్ (ప్రొటెం): నిన్న ప్రొఫార్మా ప్రకారం ప్రమాణ స్వీకారం చేయని/హాజరుకాని సభ్యులు ఈ రోజు ప్రమాణ స్వీకారం చేస్తారు.

## ఎన్నికైన గౌరవసభ్యులచే ప్రమాణము లేక ప్రతిజ్ఞ స్వీకారము

| **Sl.No.** | **Member's Name Sarvasri/Smt.** | **Constituency** | **Language** | |
|---|---|---|---|---|
| 18 | Sri Pithani Satyanarayana | Achanta | Telugu | |
| 19 | Sri Vanga Geetha Viswanadh | Pithapuram | Telugu | |
| 20 | Sri G.Kamalakar | Karimnagar | Telugu | |
| 21 | Sri P.Mahender Reddy | Tandur | Telugu | |
| 22 | Sri N.Odelu | Chennur (SC) | Telugu | |
| 23 | Sri E.Pratap Reddy | Srisailam | Telugu | |
| 24 | Sri E.Rajender | Huzurabad | Telugu | |
| 25 | Sri V.Ramakrishna Babu | Visakhapatnam (East) | Telugu | |
| 26 | Sri P.Ramakrishna Reddy | Macherla | Telugu | |
| 27 | Sri J.Ranga Reddy | Miryalguda | Telugu | Deviation |

| | | | |
|---|---|---|---|
| 28 | Sri K.Sammaiah | Sirpur | Telugu |
| 29 | S.Soma | Araku Valley (ST) | Telugu |
| 30 | J.Venkata Ramana | Kaikalur | Telugu |
| 31 | K.Venkata Nageswara Rao | Tanuku | Telugu |
| **Sl.No.** | **Member's Name**<br>**Sarvasri/Smt.** | **Constituency** | **Language** |
| 32 | L.Venkata Swamy | Nandikotkur(SC) | Telugu |
| 33 | T.G.Venkatesh | Kurnool | Telugu |
| 34 | K. Vidya Sagar Rao | Koratla | Telugu |
| 35 | D. Vinaya Bhaskar | Warangal West | Telugu |
| 36 | R. Surya Prakasa Rao | Rajahmundry city | Telugu |
| 37 | E.Venkata Madhusudhana Rao | Tadepalligudem | Telugu |

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఒక విషయాన్ని ప్రస్తావించారు. ఎలక్ట్ అయిన అవతలి సభ్యుల గురించి గాని, ఇవతలి సభ్యుల గురించి గాని, ఇక్కడ ఎవరో ఒకరు ఏదో ఒకటి అంటే తప్పులేదు. ©★★ అంటే మరొక సభ్యుని అవమానపరచినట్లు అవుతుంది. ఈ విషయం వారి విజ్ఞతకే వదిలివేస్తున్నాను, గౌరవసభ్యులు ఆలోచించాలి.

డా. ఎన్. జనార్ధనరెడ్డి(నాగర్ కర్నూల్): మైక్ ఇవ్వకుండా మాట్లాడుతున్నారు.

శ్రీ కె. రోశయ్య: జనార్ధనరెడ్డిగారూ, మీకు వినపడలేదా?

డా. ఎన్. జనార్ధనరెడ్డి: రికార్డ్‌లలోకి పోని దానిగురించి ప్రస్తావించటం కరెక్టా?

మిస్టర్ స్పీకర్ (ప్రొటెం): జనార్ధనరెడ్డిగారూ, వారు ఈ సభా వ్యవహారాలశాఖామంత్రి. వారు మాట్లాడతామన్నప్పుడు ఇవ్వటం నా ధర్మం.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఈ విషయాన్ని కిషన్‌రెడ్డిగారి విజ్ఞతకే వదిలివేస్తున్నాను. అదే గౌరవప్రదంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. దీనిపై నాగం జనార్ధనరెడ్డిగారి అభ్యంతరం ఏమిటి?

శ్రీ జి. కిషన్‌రెడ్డి: నేను అన్న మాట ఏదైతే ఉందో అది ఎందుకు వచ్చింది? మీరు ఇద్దరు ఉన్నారని అన్నప్పుడు నేను చెప్పాను.

---

© Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్ (ప్రొటెం): దీనిపైన సుదీర్ఘమైన ఉపన్యాసం అవసరంలేదు.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: వారంటే బాగుంటుంది, నేనంటే బాగుండదా? సందర్భంలేని మాట వారు అన్నారు. ఆ మాటలు వారిని కూడా విత్‌డ్రా చేసుకోమని చెప్పండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, రోశయ్యగారు ఇద్దరు ఉన్నారనేది వ్యంగ్యంగా అనలేదు. ఈ శాసనసభలో, 294 మంది సభ్యులు ఉన్న ఈ శాసనసభలో ఇద్దరు సభ్యులున్నవారు వారి సంఖ్యనుబట్టి సమయం తీసుకోవాలని అన్నారు.

మిస్టర్ స్పీకర్ (ప్రొటెం): ఈ పాయింట్‌ను మీరు రెయిజ్ చేయకముందే నేను చెప్పాను. సంఖ్యాపరంగా ఎంతమంది ఉన్నారనేది చెప్పటం తప్పులేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: ఈ హౌస్‌లో రాజ్యాంగబద్ధంగా నడుచుకోవలసిన అవసరం ఉన్నది. ఇద్దరు సభ్యులు ఉన్న పార్టీవారు ఎంత సమయం తీసుకోవాలనే దానిపై అభ్యంతరాలు వ్యక్తంచేస్తూ మాట్లాడటం పద్ధతి కాదు. ఇప్పుడైనా వారు సరిదిద్దుకుంటే మంచిదని నేను మనవిచేస్తున్నాను.

## సభాపతి ఎన్నిక

మిస్టర్ స్పీకర్ (ప్రొటెం): ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యవిధాన కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని ఏడవ నియమమును అనుసరించి సభాపతి పదవికి సక్రమంగా నామ నిర్దేశం చేయబడిన సభ్యుల పేర్లను, ప్రతిపాదకుల పేర్లను సభకు నేను తెలియపరుస్తున్నాను.

| క్రమసంఖ్య | అభ్యర్థి | ప్రతిపాదకుని పేరు |
|---|---|---|
| 1. | శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి | డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి |
| 2. | శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి | శ్రీ ఎన్. రఘువీరారెడ్డి |
| 3. | శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి | శ్రీ కె. చిరంజీవి |
| 4. | శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి | శ్రీ అక్బరుద్దిన్ ఒవైసీ |
| 5. | శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి | శ్రీ ఎన్. రాజేశ్వరరావు |
| 6. | శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి | శ్రీ కె. శ్రీశైలంగౌడ్ |

సక్రమంగా నామ నిర్దేశము చేయబడిన అభ్యర్థి శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డిగారు ఒక్కరే అయినందున, సభాపతి పదవికి శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డిగారు సక్రమంగా ఎన్నుకోబడినట్లు ప్రకటించుచున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డిగారికి నా హృదయపూర్వక అభినందనలు అందచేయుచూ సభాపతి స్థానమును అలంకరించవలసినదిగా వారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డిగారిని సభాపతి స్థానముకు తీసుకురావలసినదిగా సభానాయకుని మరియు ఇతర పార్టీల నాయకులను కోరుతున్నాను.

(సభాపతిగా ఎన్నికైన శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డిగారిని కరతాళ ధ్వనులమధ్య ముఖ్యమంత్రి, ఇతర పార్టీల నాయకులు, తెలుగుదేశంపార్టీ మినహా, సగౌరవముగా తోడ్కొనివెళ్లి అధ్యక్ష స్థానములో ఆసీనులను గావించారు.)

ఉ.11.00

## ప్రొఫార్మాలో ఉన్నదానికి భిన్నంగా ప్రమాణస్వీకారంచేసిన గౌరవసభ్యులు

| క్రమసంఖ్య | గౌరవసభ్యుని పేరు | నియోజకవర్గం | ప్రమాణస్వీకారంచేసిన విధం / భాష |
|---|---|---|---|
| 1) | శ్రీ జె. రంగారెడ్డి | మిర్యాలగూడ | మనస్సాక్షిగా (తెలుగు) |

ఉ.11.30

జినైజి/కెయువి

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడు లీడర్ ఆఫ్ ది హౌస్ డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు మాట్లాడతారు.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ శాసనసభ 17వ స్పీకర్‌గా ఈ 13వ శాసనసభలో బాధ్యతలు చేపట్టిన మీకు నా హృదయపూర్వక శుభాభినందనలు. కాంగ్రెస్ పార్టీ పక్షాన, శాసన సభా పక్షాన మేమందరం ఈ శాసనసభలో సభ్యులుగా ప్రతి ఒక్కళ్లం హృదయపూర్వకంగా అభినందించుచున్నాము. అంతేకాకుండా ఈ శాసన సభ నిర్వహణలో మీకంటూ ఒక ప్రత్యేకత చూపించవలసిందిగా కోరుతున్నాను. దేశంలోనే మిగిలిన అన్ని రాష్ట్రాల శాసనసభల కంటే మన రాష్ట్ర శాసనసభ ప్రతి విషయంలోనూ అత్యున్నతమైన ప్రమాణాలు పాటిస్తోంది. ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోంది ఇక్కడ. ప్రజలకు సంబంధించి ప్రతి అంశం కూడా ఇక్కడ ప్రధానంగా చర్చించబడాలి. ఈ శాసన సభ సమావేశాలు మీరు నిర్వహిస్తున్న సందర్భంలో ప్రతి సభ్యుడు కూడా తాను నిర్వర్తించవలసిన బాధ్యత అత్యంత విలువైనది కాబట్టి అటువంటి విలువైన, ప్రధానమైన బాధ్యత ప్రజాస్వామ్యంలో చాలా చక్కగా నెరవేర్చబడాలని, భారత దేశంలో మిగిలిన అన్ని రాష్ట్రాలవారు మనలను చూసి ఈర్ష పడేవిధంగా ఈ శాసన సభ సమావేశాలు జరగాలని నేను పూర్తిగా విశ్వసిస్తున్నాను. భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. ఈ 13వ శాసన సభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఐదేళ్లకోసం ఎన్నిక కాబడ్డది. ఈ సభ ప్రతి విషయంలోనూ కూడా ప్రత్యేకత చూపించాల్సిన అవసరముంది. చూపించగలుగుతుందని నేను భావిస్తున్నాను. మరీ ముఖ్యంగా శాసన సభాపతిగా ఎంపిక కాబడిన తరువాత మీకున్న విశిష్టమైన పద్ధతులు, మీకున్న నాయకత్వ లక్షణాలు ఈ శాసన సభ నిర్వహణలో రిఫ్లెక్ట్ అవుతాయి. ప్రతి క్షణం మనందరం వాటిని చూసి మరిన్ని కొత్త విషయాలు, మేలైన విషయాలు నేర్చుకోగలగటంలో ఉపయోగపడతాయని భావిస్తున్నాను. మంచి రాజకీయ కుటుంబం నుంచి మీరు వచ్చారు. నాకు మీ తండ్రి గారితో అనుబంధముంది. I had a proud privilege of associating myself with your father. నేను 1978లో మొట్టమొదటిసారిగా శాసన సభకు వచ్చినప్పుడు ఆ కాలంలోనే మీ తండ్రి శ్రీ అమర్‌నాథ్ రెడ్డి గారు మంత్రిగా వుండేవారు. చాలా విశిష్టమైన పద్ధతుల్లో తన మంత్రిత్వశాఖను నిర్వహించారు. ఆయన యొక్క మంచి రాజకీయ లక్షణాలు ఆ రోజుల్లోనే మేము చూశాము. మీ తండ్రి గారు ఆ రోజుల్లోనే శ్రీమతి ఇందిరా గాంధి గారికి, శ్రీ పి. వి.నరసింహా రావుగారికి సన్నిహితమైన వ్యక్తిగా తనకంటూ ఒక ప్రత్యేకమైన

స్థానాన్ని సాధించుకున్న వారు. దురదృష్టవశాత్తూ ఆయన చిన్న వయసులోనే పరమపదించటం జరిగింది. ఆ బాధ ఇప్పటికీ కూడా మాకు వుంది. మీరు చిన్న వయసులోనే మంచి విద్యను అభ్యసించారు. నిజాం కాలేజీ స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికల్లో అప్పుడే కొత్తగా చేరిన మీరు లీడర్‌గా ఎన్నికయ్యారని నేను అప్పుడు మిమ్మల్ని చూడలేదుకాని కర్ణాకర్ణిగా విన్నాను. ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చిన మీరు నిజాం కాలేజీ స్టూడెంట్స్ యూనియన్ ఎనికల్లో నిలబడి, ఆ రోజుల్లో ఒక కేంద్ర మంత్రి గారి కుమారుడితో పోటీకి దిగి గెలిచారని విన్నప్పుడు చాలా సంతోషపడ్డాను. మీ నాయకత్వ లక్షణాలు మీకు పూర్తిగా నాలుగుసార్లు శాసనసభ్యులు కావటానికి కూడా ఉపయోగపడ్డాయి. మీరు చిన్న వయసులోనే రాజకీయాల్లోనూ రాణించి మీ నియోజకవర్గంలో బాగా గట్టిగా వేళ్లూనుకునే విధంగా ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారంటే, మీరు వరుసగా నాలుగుసార్లు శాసనసభ్యునిగా ఎన్నిక కాబడటమే మా అందరికీ ఒక తార్కాణం. నిజాం కాలేజీలో చదువు పూర్తి చేసిన తరువాత ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయ శాస్త్రంలో డిగ్రీ తీసుకొని, ఆ తరువాత ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన మీరు అన్ని రకాలుగా ప్రజాస్వామ్య సాంప్రదాయాలకు ఒక ట్రూ గార్డియన్‌గా స్పీకరుకు వున్న విశిష్టమైన స్థానాన్ని అధిష్టించిన మీరు అన్ని విధాలుగా మంచి సాంప్రదాయాన్ని నిలబెడతారన్న నమ్మకం, విశ్వాసం నాకుంది. నవభారత నిర్మాత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు చెప్పిన మాటల ప్రకారం స్పీకర్ సభకు ప్రాతినిధ్యం వహిస్తారు. సభ ఔన్నత్యాన్ని, సభ స్వాతంత్ర్యాన్ని స్పీకర్ రెప్రజెంట్ చేస్తారు. మొత్తం దేశానికే హౌస్ ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇక్కడ హౌస్ అంటే ఆయన అప్పుడు లోక్‌సభ గురించి మాట్లాడారు. జాతి స్వాతంత్ర్యానికి, స్వేచ్ఛకు స్పీకర్ ప్రతీకగా నిలుస్తారనుకోవచ్చు. అప్పుడు జవహర్ లాల్ నెహ్రూ గారు మాట్లాడిన మాటలు ఇప్పటికి కూడా పూర్తిగా రిలవెంట్ అని మనందరం గుర్తుంచుకోవలసిన అవసరముంది. మామూలుగా స్పీకర్ పారడాక్స్‌లాగా అనిపిస్తుంది. పేరుకేమో స్పీకర్ అంటారు. కాని స్పీకర్ హౌస్‌లో మాట్లాడటం చాలా అరుదుగా వుంటుంది. స్పీకర్ అన్ని పార్టీల వారికి సభలో వారి వారి ప్రాతినిధ్యాన్ని బట్టి మాట్లాడటానికి తగువిధమైన సమయాన్ని పార్టీని బట్టి అవకాశమిస్తారు. మేం సభలో మీకు ఎంత ఎక్కువగా కోఆపరేట్ చేయగలిగితే, ఎంత ఎక్కువగా మా సహకారాన్నివ్వగలిగితే మీరు సభను చక్కగా నిర్వహించటానికి, మాకు సభలో అంత ఎక్కువగా మాట్లాడటానికి అవకాశమొస్తుంది. ఆ విధంగా మేమందరం మీకు కోఆపరేట్ చేయాల్సిన అవసరముంది. 48 సంవత్సరాల చిన్న వయసులోనే మీరు నాలుగవ సారి శాసనసభ్యులుగా ఎన్నిక కాబడి స్పీకర్ కూడా అయ్యారు. మీకు మరొక పెద్ద అడ్వాంటేజ్ వుంది. మీకు న్యాయశాస్త్రంలో డిగ్రీ వుంది. అంతకుముందు ఐదు సంవత్సరాలు ఈ సభలో చీఫ్ విప్‌గా మీరు వ్యవహరించారు. కాబట్టి మీకు సభకు సంబంధించిన రూల్స్ అన్నీ కొట్టిన పిండి అని అందరికీ తెలుసు. బాగా రూల్స్ తెలిసినవారు కాబట్టి ఆవిధంగా సభను సక్రమంగా నడపాలనే విషయంలో మీకు మీ ఆఫీసు, లేకపోతే మీ యొక్క ఆఫీసర్ల సహాయం కూడా ం పెద్దగా అవసరం లేదు. మీ అంతట మీకు బాగా తెలుసు కాబట్టి చాలా చక్కగా ఇంకొకరి సహాయం అవసరం లేకుండానే బాగా నిర్వహించగలుగుతారన్న నమ్మకం, విశ్వాసం నాకుంది. ఈ సభలో అయ్యదేవర కాళేశ్వర రావుగారు తొలి స్పీకర్‌గా సభా సాంప్రదాయాలను గౌరవిస్తూ, పాటిస్తూ స్పీకర్ పదవికే అత్యంత కీర్తిప్రతిష్టలు తెచ్చిపెట్టారు. అదేవిధమైన ఒరవడిలో చాలామంది స్పీకర్లు ఈ సభలో సత్ సాంప్రదాయాలను నెలకొల్పారు.

మ.11.40

I am very sure that అదేవిధమైన సాంప్రదాయాలతో మీరు కూడా సభకు, సభా నిర్వహణలో వన్నె తీసుకొస్తారనే నమ్మకం, విశ్వాసం నాకుంది. నేను 1978 లో శాసనసభ్యునిగా ఎన్నికై కొత్తగా ఈ సభకు వచ్చినపుడు శ్రీ దివి కొండయ్యచౌదరిగారు ఈ శాసనసభకు స్పీకర్‌గా వ్యవహరించారు. అప్పటి నుంచి కూడా

చూస్తున్నాను, స్పీకర్లందరూ కూడా తమదైన శైలిలో వీలైనంతవరకు మంచి సాంప్రదాయాలను నెలకొల్పడానికి ప్రయత్నం చేశారు. జనరల్‌గా స్పీకర్లందరూ కొంత స్ట్రిక్ట్‌గా వ్యవహరిస్తారనో, హెడ్‌మాస్టర్స్‌లా వ్యవహరిస్తారనో , రూల్స్ బుక్ స్పీకర్స్ అనే పరిస్థితి వుండేది. కానీ రూల్స్ బుక్‌ను తు.చ. తప్పకుండా పాటించవలసిన అవసరం వుంటుంది. వీలున్నపుడు కొంత లివరేజీ ఇచ్చినా , మీరు రూల్స్ బుక్‌ను సక్రమంగా పాటించగలిగితే, మేము కూడా పూర్తిగా దానికి సహరిస్తే అది బాగా ఉపయోగపడుతుందని నేను ఆశిస్తున్నాను. రాజకీయాలకు అతీతంగా, అందరికీ ఆమోదయోగ్యంగా , సమర్థవంతంగా సభను నిర్వహించడమంత ఆశామాషీ వ్యవహారం కాదు. స్పీకర్‌కు ప్రతిక్షణమూ కూడా ఎప్పుడు ఎటువంటి ఇబ్బందికరమైన పరిస్థితి వస్తుందో తెలియదు, A¨ tight rope walk లాంటిది. కానీ ఎప్పుడు ఎటువంటి ఇబ్బంది వచ్చినా ఫేస్ చేయగలరని నాకు సంపూర్ణమైన విశ్వాసం వుంది. చీఫ్ విప్‌గా ఈ సభలో మీరు వ్యవహరించినపుడు అందరి నుంచి చాలా మంచి మన్ననలు పొందారు. మీరు చీఫ్ విప్‌గా వున్నపుడు ఎప్పుడూ కూడా పొరపాట్లు జరగలేదనే విషయం ఈ సభలో ఇంతకు ముందు సభ్యులుగా వున్న వారందరికీ తెలుసు . మీరు చీఫ్ విప్‌గా ఎంత బాగా రాణించగలిగారో, అంతకంటె బాగా స్పీకర్‌గా రాణించగలుగుతారనే విశ్వాసం నాకుంది. ఈ సున్నిత కర్తవ్య నిర్వహణకు diplomacy, firmness, pursuasion and perseverance and high order చాలా ముఖ్యం . ఇవన్నీ మీలో సంపూర్ణంగా వున్నాయి కాబట్టి ఉన్నత ప్రమాణాలకు, ఉదాత్త విలువలకు పట్టం కడుతూ, ఒక ఆదర్శవంతమైన స్పీకర్‌గా మీరు మంచి పేరు గడించాలని, గడిస్తారనే గట్టి విశ్వాసం వుంది. మీరు స్పీకర్‌గా వున్న అయిదు సంవత్సరాల కాలంలో భగవంతుడు అన్ని రకాలుగా మీకు ఆయురారోగ్యాలు ఇచ్చి, మంచి హృదయాన్నిచ్చి, మంచి సమయస్ఫూర్తినిచ్చి , ఎవరెవరికి ఏ విధమైన అవకాశాలు ఇవ్వాలో వాటిని ఇవ్వడానికి మీకు మంచి ఆలోచనలు ఇచ్చి, అన్ని రకాలుగా మంచి స్పీకర్‌గా మీకు పేరు ప్రతిష్టలు రావాలని ఈ సభ తరపున, కాంగ్రెస్ పార్టీ తరపున, వ్యక్తిగతంగా నా తరపున కోరుకుంటున్నాను, all the best. Thank You.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు అధ్యక్షా, మన సభలో నిన్ననే తమరితో సహా మనమందరమూ రాజ్యాంగంపై ప్రమాణం చేశాం . దానికి తోడు భారతదేశంలో బహు తక్కువ శాసనసభలలో రెండవ ప్రమాణం కూడా వుంది. నేను సభా నియమావళికి కట్టుబడి వుంటానని, వాటిని అనుసరిస్తానని, సభా మర్యాదలు పాటిస్తానని, సంప్రదాయాలను గౌరవిస్తానని ... నిన్న మనమంతా ప్రమాణం చేశాం . ఇది ఒక సాంప్రదాయమనుకోండి.

అధ్యక్షా, పార్లమెంటరీ సాంప్రదాయాలు చాలా స్పష్టంగా వున్నాయి. After the Elections to the House are over, the majority party should consult all the parties in the House as to the choice of Speaker of the House. While making the selection, it should be borne-in-mind that in the circumstances prevailing in India today, it is essential that a person to be chosen as Speaker should be sufficiently high-up in the political hierarchy and enjoy nearly as much prestige as the Leader of the House.

మన సాంప్రదాయాలు ఇలా వున్నాయి. ఇంకొక ప్రక్క చూస్తే, ఇదే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి లోక్‌సభకు పంపించారు. అక్కడ ముగ్గురితో ప్యానెల్ పెట్టి, మిగతా రాజకీయ పార్టీలను సంప్రదించి, మనం ఎప్పుడో సృష్టించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సాంప్రదాయాన్ని పాటించి కేంద్రంలో లోక్‌సభ స్పీకర్ ను ఎంపిక చేయడం జరిగింది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :(మైకు లేదు)  మీరు రెండు టెర్మ్‌లు అధికారంలో వున్నారు కదా, ఎప్పుడైనా మీరు కాంగ్రెస్ పార్టీని సంప్రదించారా స్పీకర్ ఎంపిక విషయంలో?

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు : అధ్యక్షా,  మీరు చీఫ్ విప్‌గా వున్నపుడు చేసిన పనులను లీడర్ ఆఫ్ ది హౌస్ కొనియాడారు. He appreciated sir. I have nothing against what he has appreciated. But here ౖజాటా తమరి దృష్టికి ఒక విషయం తీసుకొద్దామనుకుంటున్నాను, తమరికి ఒక లైను చదివి వినిపిద్దామనుకుంటున్నాను. "The Chief Whip is the hand in shaping the tone and tenor of the Debate". సభానాయకులు మాట్లాడుతూ, తమరు చీఫ్ విప్‌గా చాలా బాగా పని చేసినందువల్లే తమరిని స్పీకర్‌గా ఎంపిక చేశారనే భావన .....

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

MR. SPEAKER: One minute please, let him finish.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు: అధ్యక్షా, ఈ అయిదు సంవత్సరాలు ఇలాగే వుంటుందా?

(ఈ సందర్భంలో ... పుస్తకాలు చదువుతూ కూర్చోండి ... అని ఎవరో మైకు లేకుండా అధికార పార్టీనుంచి వ్యాఖ్యానించారు. ) నేను ఏమి చదువుకోవాలో కూడా శాసించే పరిస్థితికి అధికారపక్షం వస్తే, ఇక నేనేమి చేయాలి అధ్యక్షా?

మిస్టర్ స్పీకర్ : మీరు అయిదు సంవత్సరాల వెనకాల విషయం మాట్లాడుతున్నారు, దాని వల్లే సమస్య వస్తోంది.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు : నేను అయిదు సంవత్సరాల క్రితం అంటే 12 వ శాసనసభలో సభ్యునిగా లేను.

MR. SPEAKER : Come to the present discussion please.

SRI P.ASHOK GAJAPATHI RAJU: ©★★

(With out mike)

SRI AKBARUDDIN OWAISI(Chabdrayana Gutta): Hon'ble Member is a Senior Member. He cannot address the Chair like that. I need the mike sir.

(Mike was given)

Sir, Hon'ble Member is a Senior Member whereas I am very Junior Member, He cannot address the Chair like ★★ He should withdraw these words. It is not

© Expunged as ordered by the Chair.

proper for him to say ★★ It is a sad and sorry state. He should withdraw these words.

ఉ.11.50

శ్రీ పి. అశోక్ గజపతి రాజు అధ్యక్షా , తమరు నన్ను ఒక మాట అన్నారు. Come to the subject అని అన్నారు. ఐదు సంవత్సరాల వెనుకకు వెళ్లకూడదని, ఇంచుమించుగా ఆ భావన వచ్చేటట్టుగా మీరు చెప్పారు. గౌరవ సభా నాయకులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం గురించి చెప్పారు. తమరు ఛీఫ్ విప్ హోదాలో చేసిన పనిని గురించి ప్రశంసించారు. I am nothing against it అందుకోసం చదివి వినిపించాను. ఒక భారతీయ పౌరుడిగా గడచిన శాసనసభ ఎలా నడిచిందనేది బయట నుండి చూసే అవకాశం నాకు లభించింది. I am a student of a Parliamentary Practice. I have no animosity to any one, much less the Chair. The Chair has to protect our rights. He has to see that this House is truly independent and the Members do not become dependent on the Government.

SRI AKBARUDDIN OWAISI : Mr. Speaker, he has to withdraw the words ★★

SRI P. ASOK GAJAPATHI RAJU : Is it unparliamentary ?

MR. SPEAKER : When I am concluding, I will come to it.

SRI AKBARUDDIN OWAISI : He was reading and saying that there is a practice. He has to respect the Chair.

( Interruptions)

He says ★★

( All the MIM Members rose from their seats )

(Interruptions)

He should withdraw the words. How do he react when I ask you?

MR. SPEAKER : To-day is the first day. Let us maintain dignity.

SRI AKBARUDDIN OWAISI : But everybody should respect the Chair.

MR. SPEAKER : They are all senior Members here. If they realize their mistake, it is OK. Otherwise, leave it. We will do it, how it has to be done and when it has to be done. Leave it to our discretion, we will do it. We will take care of it. Thank you.

SRI AKBARUDDIN OWAISI : Sir, How do you feel it?

శ్రీ బొత్స సత్యనారాయణ: ఫస్ట్ నుండి ఉన్న ★★.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, అక్బరుద్దీన్‌గారికి, అశోక్ గజపతిరాజుగారికి నా వినతి ఏమిటంటే, మొదటి రోజు సభా కార్యక్రమాలు జరుపుకోవాలి కాబట్టి వారొక పాయింట్ రెయిజ్ చేశారు. వారు గౌరవ ప్రదంగా ఆ పదాన్ని విత్‌డ్రా చేసుకుంటానంటే నో అబ్జక్షన్ లేదంటే తమరు ఆ పదాన్ని రికార్డ్సు నుండి తొలగిస్తే సభా కార్యక్రమాలు నడుపుకోవచ్చు.

MR. SPEAKER : Are you ready to withdraw it or do not want to withdraw it? . Just tell that

SRI P. ASHOK GAJAPATHI RAJU : Sir, I may be permitted to make my submission. My young friend here sought my intention in saying ★★My intention is not to hurt any Member much less you, Mr. Speaker.

SRI AKBARUDDIN OWAISI: Sir, now he is very polite. But then? He asked. ★★ I leave it to your discretion.

SRI P. ASHOK GAJAPATHI RAJU : Sir, my young friend even questioned my respect for the Chair. The institution of Speaker, no student of Parliamentary democracy cannot but respect the Chair. Eminent people have occupied that seat. Most Speakers have used it to strengthen Parliamentary democracy. Unfortunately , there have been a few people who abused it as a spring board to Ministers also., and those Speakers who used it as a spring board to become Ministers have not truly followed the Parliamentary conventions in spirit much less in letter also.

MR. SPEAKER : Mr. Gajapathi Raju Garu, Are you withdrawing the words or not?

SRI P.ASHOK GAJAPATHI RAJU : Sir, I have expressed my intention that my intention is not to hurt my young friend…

MR. SPEAKER : It is expunged from the records. On the first day, we do not expect this. We require that discipline should be maintained in the House and you should be a role-model for the young legislators in the House.

SRI P. ASHOK GAJAPATHI RAJU: While I thank the Speaker for his observations, whether the observations require the indignity for expunging, is a matter which cannot be questioned and I will not question it on the Floor of the House.. But one thing, I will inform the August House through the Speaker. This arbitrary type of decision hurts, You are at the level of the Leader of the House. Normally, in our democracy, particularly in Andhra Pradesh , we have seen in the selection of the August House of the Speaker , regions have been taken into account, communities have been taken into account.

(Interruptions)

But consensus has to be arrived at.

SRI KANNA LAKSHMINARAYANA (Minister for Major Industries) : Sir, Point of Order.

MR. SPEAKER : There is no Point or Order on the first day. Please take your seat.

SRI P. ASHOK GAJAPATHI RAJU : Sir, it has been unusual that the Leader of the House and the Speaker, the Head of our Legislature, have come from the same community, they come from the same region

( Interruptions )

Had we been consulted, we would have pointed it out at that particular point of time. That was not done.

( Interruptions)

SRI AKBARUDDIN OWAISI : Sir, He said "same community and same region"

(Interruptions)

(Sri Danam Nagender Minister for Med.& Health, rose to speak)

MR. SPEAKER: One Minute Please. Fortunately or Unfortunately, the Leader of the House, the Leader of the Opposition and the second biggest party leader Mr. K. Chiranjeevi and myself have all come from the same region. The people have elected us like that.

( Interruptions.)

Even the Leader of the Opposition is from the same region. Leave it there.

SRI AKBARUDDIN OWAISI: He was referring rules and regulations. He says same community and the same region. How can he say same community?

(Interruptions)

మ.12.00

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః నవ్వుతున్నారు సార్ ★★లేకుండా, మినిమం ★★లేకుండా.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, యునానిమస్‌గా స్పీకరుగా తమరు ఎన్నికైన తరువాత సాంప్రదాయం ప్రకారం సభా నాయకులు రెండు మంచి మాటలు మాట్లాడడం, అలా వారు కూడా మాట్లాడడం, ప్రతిపక్ష నాయకులు గానీ, వారి తరపు నుండి ఇంకొకరు గానీ మాట్లాడడం, ఆ మాట్లాడేటప్పుడు రెండు మంచి మాటలు మాట్లాడడం, లేకపోతే సాంప్రదాయాలను మనం బాగా గౌరవిద్దాం, బాగా నడుపుకుందామనేటటువంటి మాట ఫరవాలేదు. కానీ Method of the Selection of the Speaker's Candidate అధ్యక్షా, కులాలు కూడా ప్రస్తావనకు తీసుకురావడం రాజు గారి లాంటి బాగా చదువుండి, సీనియర్ మోస్ట్ మెంబరు అయి వుండి, దేశాన్ని అర్థం

చేసుకున్న అలాంటి వారు, వారి దగ్గర నుండి సార్ ఈ కులాలు అనేది వారు గానీ, ఇంకొకరు గానీ, ఇంకొకరు గానీ ఫలానా కులంలో పుట్టాలని దేవతలను ప్రార్థించి పుట్టేటప్పుడు పర్మిషన్ తీసుకొని పుట్టరు. పుట్టిన తరువాత మన తల్లో, తండ్రో మనది ఫలానా కులమంటే ఆ కులం తెలుస్తుంది. సార్, ఒక రీజియన్ నుండే ఇద్దరు వుండకూడదని గానీ I am very sorry, I request you Raju garu, ఇది స్పీకరు గారి గురించి రెండు మాటలు మాట్లాడవలసినటువంటి సభలో వారి ఎన్నిక గురించి మీకు అభ్యంతరము వుంటే, యాక్చువల్‌గా తప్పు లేదు, వుంటై కొన్ని. చంద్రబాబు నాయుడు గారితో నేను టెలిఫోన్‌లో మాట్లాడినప్పుడు కూడా వారు నాకు చెప్పారు కొన్ని ప్రాబ్లమ్స్ వున్నాయని. నేను ఏమీ తప్పు పట్టడం లేదు. నేను ఏమంటున్నానంటే మీలాంటి వారు చంద్రబాబు నాయుడు గారికి సలహా చెప్పివుండవలసింది. మరొకరిని కంటెస్ట్ పెట్టి వారు ఎన్నిక కాకుండా చూచి వుండవలసింది. దానికి బదులుగా ఎన్నికైన తరువాత స్పీకర్ ఛైర్‌ను గౌరవించడానికి బదులుగా ఛైర్‌ను అగౌరపరిచేటట్లుగా మీ కులమిది, మీ ప్రాంతమిది అని ఇవన్నీ అంటే బాగుండవు. దయచేసి ఆ రకమైన సంభాషణలు కాకుండా మీరు మాట్లాడవలసింది వుంటే సభను నడపడం, గౌరవం గురించి చెప్పండి, బాగుంటుంది. మిగతా వాళ్లు కూడా ఇలాంటి సందర్భంలో రెండు మంచి మాటలు మాట్లాడడానికి ప్రయత్నం చేస్తారు, అది సాంప్రదాయం.

MR. SPEAKER : Thank you Rosaiah garu.

శ్రీ కె. రోశయ్య : మీరు అంత లోతుకు వెళ్లి కులాల ప్రస్తావన తీసుకురావడం దయచేసి బాగాలేదు.

SRI AKBARUDDIN OWAISI : The words 'region and caste' should be expunged from the proceedings.

MR. SPEAKER : Mr. Chandra Babu Naidu

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు(కుప్పం) : రోశయ్య గారు ఈ విధంగా మాట్లాడతారని నేను ఎక్స్‌పెక్ట్ చేయలేదు అధ్యక్షా. ఎందుకంటే వారు నాకు ఫోన్ చేశారు. నేను ఇప్పుడు మాట్లాడదలచుకోలేదు గానీ ఒక బాధ్యత కలిగిన మంత్రి మాట్లాడే విధానం అది కాదు. మీరు నాకు ఏమి ఫోన్ చేశారు? ఏం చెప్పారు? నేను మీకు ఇన్‌ఫార్మ్ చేస్తున్నానండి, కిరణ్ కుమార్ రెడ్డి గారిని స్పీకరుగా పెట్టాలని అనుకున్నామని చెప్పారు. నేను ఏమి చెప్పాను. ఎప్పుడైనా ప్రాసెస్ వుండాలండీ, కన్‌సర్న్ వుండాలండీ. కానీ మీరు నిర్ణయం తీసుకున్న తరువాత మాకు చెప్పడం ఏమిటి అని అన్నప్పుడు దాని మీద మీరు ఏమి అన్నారు? కాదండీ, నేను క్యారీ చేస్తున్నాను, మా వాళ్లు నిర్ణయం తీసుకున్నది నేను క్యారీ చేస్తున్నాను అంటే మీ బాధలు మీకు వున్నాయండీ అని చెప్పాను తప్ప మాకు ఏమి ప్రాబ్లమ్స్? మాకు ఏమి వుంటాయండీ ప్రాబ్లమ్స్? కిరణ్ కుమార్ రెడ్డి గారు స్పీకరు అయితే నాకు ఏమిటి ప్రాబ్లమ్స్? మీరేదో వక్రీకరించి మాకేదో ప్రాబ్లమ్స్ వున్నాయని చెబుతున్నారు. ప్రాబ్లమ్స్ ఏమీ లేవండీ. మీరు సభా సాంప్రదాయాలు పాటించలేదు కాబట్టి, పద్ధతి ప్రకారం చేయలేదు కాబట్టి ఇది కరెక్ట్ కాదని అన్నాము. అది మేము ఆలోచించి చెబుతాము, మేము మాట్లాడుకొని చెబుతామని అన్నాను. మీరు మళ్లా మాతో మాట్లాడలేదు. మీ నిర్ణయాలను మీరు తీసుకున్నారు. మాకు ఏవో ప్రాబ్లమ్స్ వున్నాయని అంటున్నారు. రోశయ్య గారూ, ఉదయం నుండి చూస్తున్నాము. కొంచెం సంయమనం పాటించండి. అంతేగానీ ప్రతి ఒక్క దానికీ లేచి రెచ్చగొట్టేదానికి మళ్లా మొదటికి వచ్చారు మీరు. ఎంత ఈ హౌస్‌లో పద్ధతి ప్రకారంగా వున్నా మీరు రెచ్చగొట్టి

సభా కార్యక్రమాలు జరగకుండా చూస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు. అది మంచిది కాదని రోశయ్య గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

( అంతరాయం )

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు నాతో మాట్లాడినటువంటి మాటలను నేను వక్రీకరించి చెప్పడం లేదు. నేను ఈ సభలో దైవసాక్షిగా ప్రమాణం చేసి చెబుతున్నాను. ఇది మా పార్టీ నిర్ణయమని వారికి చెప్పాను. యస్, మీ పార్టీ నిర్ణయమే మీ నిర్ణయమని నేను అనుకోవడం లేదు అని కూడా వారు అన్నారు. వారు, వారితో మాట్లాడకుండానే కావలసినటువంటి ఆలోచనతో వున్నారని అనుకున్నాను తప్ప మీరు అంగీకరించారని నేను ఎప్పుడైనా చెప్పానా? వ్యతిరేకించానా, లేదు సరికదా. ఈ రకంగా ఇప్పుడు వారు వెనుక ఇట్లా మాట్లాడితే ఎలా అని చెబుతున్నాను. పై పెచ్చు రెచ్చగొడుతున్నారు. రెచ్చగొట్టి సభను అగౌరపరచుకోవడం ప్రభుత్వానికి ఏమైనా గౌరవమా అని అంటున్నాను. సభను గౌరవప్రదంగా నడుపుకోవాలని మొట్టమొదటి నుండి చెబుతున్నాను. రిపీటెడ్‌గా చెబుతున్నాను. నేను సర్దుకొని కూడా మిమ్ములను చాలా గౌరవంగా మాట్లాడుతూ వుంటే మీరు రోశయ్య గారు ఇట్లా మాట్లాడుతున్నారని అనడం న్యాయం కాదు. నేను ఒక్కమాట అబద్ధం మాట్లాడలేదు. నేను దైవసాక్షిగా మీతో మాట్లాడిన మాటలు చెప్పాను. మీరు చెప్పండి, ప్రమాణం చెయ్యండి.

(Interruptions)

MR. SPEAKER : Let us not go into unnecessary debate.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అన్‌నెస్ససరీ డిబేట్‌కు పోకూడదని నేను కూర్చున్నాను. మిమ్ములను స్పీకరుగా పెడితే మాకు ఏమి ప్రాబ్లమ్స్ వుంటాయి. ప్రొసీజర్‌ను ఫాలో కాకపోతే ప్రాబ్లమ్స్ వుంటాయి తప్ప దానికి దేవుడు సాక్షిగా ప్రమాణం చేయనవసరం లేదు. ఆ విషయం మాత్రమే చెప్పాను. అందుకని రోశయ్య గారు ఏమి చెప్పారో అది చెబితే బాగుంటుంది.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి : రోశయ్య గారిని నేనే మీకు ఇన్‌ఫార్మ్ చేయమని కోరడం జరిగింది. అట్లాగే మీతో పాటు మిగిలిన అందరి ఫ్లోర్ లీడర్స్ చిరంజీవి గారికి అయితేనేమి, అక్బరుద్దీన్‌కు అయితేనేమి, మిగిలిన సిపిఐ, సిపిఐ(యం) ఫ్లోర్ లీడర్స్‌కు, టిఆర్‌యస్ వారికి అందరికీ ఇన్‌ఫార్మ్ చేయమని రిక్వెస్ట్ చేశాను. రోశయ్య గారు వారితో మాట్లాడారు. అధ్యక్షా, నాకు తెలియక అడుగుతాను నేను ఇదే హౌస్‌లో 1999వ సంవత్సరంలో నేను అపోజిషన్ లీడర్‌గా వున్నాను. చంద్రబాబు నాయుడు గారు 99వ సంవత్సరములో ఎలక్ట్ అయ్యి ముఖ్యమంత్రిగా వుండి కనీసం ఆ మేరకు అయినా మాకు ఇన్‌ఫార్మ్ చేశారా? నాకైతే గుర్తు లేదు చంద్రబాబు నాయుడు గారూ. మీరు కానీ, ఏ ఒక్కరైనా కనీసం ఇన్‌ఫార్మ్ కూడా చేయలేదు. మా తరపున ఏ ఒక్కరికైనా ఇన్‌ఫార్మ్ చేయలేదు. ఎక్కడైనా, ఇక్కడే కాదు. మీరు రెండుసార్లు ముఖ్యమంత్రిగా కూడా వున్నారు. ఎప్పుడైనా కూడా స్పీకరు గారి గురించి ఒక ప్యానల్ ఇచ్చి, ఆ ప్యానల్‌ను అపోజిషన్ పార్టీ వాళ్లందరితో డిస్కషన్ చేయడం అనేది ఎప్పుడైనా వుందా అండీ? ప్రజాస్వామ్యంలో either పార్లమెంటులో గానీ, ఇక్కడ గానీ.

మ. 12.10

రాజు గారైతే ఏడవ సారి సభకు వచ్చారు. 1978వ సంవత్సరం ఇద్దరం ఒకేసారి సభకు వచ్చాము. అప్పటి నుండి ఇప్పటి వరకూ ఎప్పుడైనా రూలింగ్ పార్టీలో ఉన్న వాళ్ళు ప్యానల్ ఇచ్చి అపోజిషన్

పార్టీ వాళ్లను సెలక్ట్ చేయమని అడగడం జరిగిందా? మీరు అధికారంలో ఉన్నప్పుడు చేశారా? రోశయ్య గారు చెప్పినట్లు, క్యాండిడేట్ విషయంలో అబ్జక్షన్ ఉంటే కంటెస్ట్ చేయవలసింది. కంటెస్ట్ చేసి, గెలుపోటములు సభ యొక్క విజ్ఞతకు వదలండి. సభలో మెజారిటీ సభ్యులు కిరణ్‌కుమార్ రెడ్డి గారికి ఓటు వేయాలని అనుకోకపోతే మీ క్యాండిడేట్‌కే ఓటు వేసేవారు. **You did not choose to contest.** ఎలక్షన్ అయిన తరువాత ఆయన స్పీకర్ కాబడ్డ తరువాత ఈజ్ ఇట్ ప్రాపర్ ఆన్ ఎనీ వన్ అఫ్ అజ్? 294 సభ్యులలో ఏ ఒక్కరైనా సరే దూరం నుండి అయినా సరే స్పీకర్ స్థానాన్ని అగౌరవ పరచడం పద్ధతేనా? ప్రాంతాల గురించి మాట్లాడతారేమిటి? ముఖ్యమంత్రిగా నేనున్నాను. ప్రతిపక్ష నాయకుడిగా చంద్రబాబు నాయుడు గారు ఉన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, నేను ప్రతిపక్షనాయకుడిగా ఉన్నప్పుడు కుడా ఎప్పుడూ ఈ విధంగా అనుకోలేదే? ఇద్దరూ ఒకే ప్రాంతం నుండి రావడం పద్ధతా అని అనుకోలేదు. అటువంటి సమస్య ఎప్పుడూ రాలేదు. ఇప్పుడేమిటండీ ప్రాంతం అంటారు, కులం అంటారు? నా లాంటి వాడికి కూడా కులాన్ని ఆపాదిస్తున్నారు. నాకు కులం అని లేదు. యాభై, అరవై సంవత్సరాల క్రితం మా కుటుంబంలో దళితులతో అరేంజ్డ్ మేరేజెస్ జరిగాయి. నోటికి వచ్చినట్లు మాట్లాడడం పద్ధతి కాదు. దయచేసి కొంచెం రిస్ట్రెయింట్‌గా ఉంటే బాగుంటుంది.

శ్రీ పి. అశోకగజపతి రాజు : స్పీకర్ గారు, ఇటీజ్ డెఫినెట్లీ నాట్ ఎ డిబేట్. వారు డిబేట్‌గా కన్వర్ట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇష్యూ ఎంతవరకూ వెళ్లిందంటే, మిమ్మల్ని మేము అగౌరవ రుస్తున్నాము అన్నట్లు మాట్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : ఈ ఇష్యూని ఇక్కడితో వదిలేయండి.

శ్రీ పి. అశోకగజపతి రాజు : అధ్యక్షా, ఇది సత్యానికి దూరంగా ఉంది. మిమ్మల్ని గౌరవించే ధర్మం ప్రతి ఒక్కరికీ ఉంది. మనందరికీ ధర్మాలు ఉన్నాయి. మనం మన ధర్మాలను పాటిస్తే, మన రాజ్యాంగం, రూల్స్, పార్లమెంటరీ ప్రాక్టీసెస్ అన్నీ అమలులోకి వస్తాయి. దె విల్ బికమ్ ఎ రియాలిటీ. దాంట్లో ఎవరూ అనుమానం పడక్కరలేదు. మిమ్మల్ని, ఆ కుర్చీని కించపరిస్తే ఎవరూ బాగుపడరు. నేను 12వ శాసనసభలో సభ్యుడిగా లేని మాట వాస్తవం. ఇక్కడ ఏమి జరుగుతుందో బయట నుండి చూసే వాళ్లము. ఇలాగే వినిపించేది. ప్రత్యేకంగా మంత్రుల దగ్గర నుండి వినిపించేది. ఎన్నికలలో గెలుపు, ఓటములు మామూలే. 12వ శాసనసభలో స్పీకర్ గారు ఈనాటి మన సభ్యుల్లాగ లేరు. మనందరం సభ్యులమే. డిఫరెంట్ లెవల్స్ అఫ్ కాంప్రెహెన్షన్స్ పైన ఉంటాము. మనందరికీ ఒక విషయం తెలుసు. లెటర్ అండ్ స్పిరిట్ అఫ్ ది కాన్‌స్టిట్యూషన్. మన దేశం వాల్మీకి పుట్టిన దేశం. కళింగ యుద్ధానికి ముందు ఒక స్టైల్‌లో అశోకుడి జీవితం సాగింది. కళింగ యుద్ధానికి తరువాత మరొక స్టైల్‌లో ఆయన జీవితం సాగింది. ఒక వ్యక్తి జీవితంలో మార్పు సహజం. మేము మార్పును ఆశిస్తున్నాము. మన రూల్స్‌కి, కన్వెన్షన్స్‌కి, మీ హయాంలో ఇంకా బలం చేకూరుతుందని ఆశిస్తున్నాము. మొన్న మీరు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. టీవీలలో ప్రత్యక్ష ప్రసారం పైన తమరు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్: నేను ఇంతవరకూ ఏ స్టేట్‌మెంట్ ఇవ్వలేదు.

శ్రీ పి. అశోకగజపతి రాజు : క్లారిఫికేషన్ ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు .. We hope that this House will rise and will make it more transparent, make democracy more meaningful and we wish you the best in the interest of democracy.

శ్రీ కె. చిరంజీవి(తిరుపతి): అధ్యక్షా, ఈ శాసన సభ పవిత్రమైన దేవాలయం లాంటిదని అంటారు. అది విన్నాను. ఇప్పుడు కన్నాను. ఎస్, పవిత్రమైన దేవాలయం అని తప్పనిసరి పరిస్థితులలో అంటున్నాను. ప్రజల సమస్యలను ఇక్కడ చర్చించమని వాళ్ళు మమ్మల్ని ఇక్కడికి పంపించారు. అలాంటి వాటికి ప్రజాధనాన్ని, కాలాన్ని వెచ్చించమని మనకు వాళ్ళు అవకాశం ఇచ్చారు. మానవ సేవే మాధవ సేవ అని అంటారు. అలాంటి మాధవుడికి సేవ చేసుకోడానికి ఇది వేదిక కాబట్టి , ఇలాంటి చోట మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ప్రజానీకానికి నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ హౌస్‌కి స్పీకర్‌గా ఏకగ్రీవంగా మీరు ఎన్నికైనందుకు ప్రజారాజ్యం పార్టీ తరపున మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. నిన్న సభ ముగిసిన తరువాత ప్రెస్ వాళ్ళు సభ ఎలా జరిగిందని అన్నారు. టీవీలలో శాసన సభ కార్యక్రమాలు చూశాను. ఒకరికొకరు బద్ధశత్రువులలాగ తగువులాడుకుంటారని అనుకున్నాను. కాని ఇక్కడికి వచ్చిన తరువాత కార్డియల్‌గా, హుందాతనంగా, చాలా బాగా పలకరిస్తున్నారు, చాలా ఫ్రెండ్లీగా మూవ్ అవుతున్నారు, చాలా బాగుంది, చాలా హ్యాపీగా ఉందని అన్నాను. అప్పుడే ఏమి తెలుస్తుంది, మున్ముందు చూస్తూ ఉండండి అని ప్రెస్ వాళ్ళు అన్నారు. మున్ముందు అంటే ఇంకా కొన్ని నెలల తరువాతో, సంవత్సరాల తరువాతో అనుకున్నాను. రెండవ రోజే ఇంత వేడిగా ఉంటుందని అనుకోలేదు. ఏసీ కూడా పనిచేయడం లేదు. ప్రజలు మమ్మల్ని గమనిస్తున్నారు అనే కాన్షస్‌నెస్ ప్రతి ఒక్కరిలో ఉంటే అన్‌నెససరీ ఆర్గ్యుమెంట్స్‌కి వెళ్ళరని అనిపిస్తుంది. ప్రతిఒక్కరూ ప్రజలను మరచిపోయారు, మన స్థానాలను , మన అధికారాలను, మన బాధ్యతలను మరచిపోయాము. స్కూల్ పిల్లల లాగ .... కాలేజి పిల్లలు అని ఎందుకు అనను లేదంటే, కాలేజి పిల్లలకి కొంచెం మెచ్యూరిటీ వస్తుంది. అందరూ కాదు, కొంతమంది సభ్యులు స్కూల్ పిల్లల లాగ పర్సనల్‌గా తీసుకుంటున్నారు, మాటా, మాటా పెరిగిపోతుంది. నేను టైం చూస్తున్నాను. సభా కార్యక్రమాలకు కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని ఒక ఛానెల్‌లో చూశాను. నిమిషానికి ఇంత ఖర్చు అవుతుంది, గంటకు ఇంత ఖర్చు అవుతుంది అని చెప్పారు.

మ.12.20

Oh my God, ఇంత డబ్బా అని నాకు అనిపించింది. నాకే కాదు, సామాన్య ప్రజానీకానికి కూడా అదే అనిపించింది. ఎంత డబ్బు ఖర్చు అవుతుంది, ఎంత వృథా అవుతుంది, ఎంత సమయం వృథా అవుతుందనే కాన్షస్‌ను ప్రతి ఒక్కరూ మనసులో పెట్టుకోవాలి. కొత్తగా ఈ శాసనసభకు ఎన్నికైన నేను ఉద్ధండులైన సీనియర్లు అయిన మీకు చెప్పేంత స్థాయి లేదు కానీ ఒక మంచి మాటగా చెబుతున్నాను. ఇది కేవలం నా మాట మాత్రమే కాదు, ప్రజా వాణి అనుకోవచ్చు . మొన్నటివరకు నేను ప్రజల్లో ఉన్నవాణ్ని. సామాన్య ప్రజానీకానికి దగ్గరగా ఉన్నవాణ్ని. టీవీల్లో శాసనసభా కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూస్తున్న ప్రజానీకం మాట్లాడే మాటలు, వారి వ్యాఖ్యలు ప్రత్యక్షంగా విన్నాను. వారి మాటలు స్ఫురణకు వచ్చి మన ఆర్గ్యుమెంట్ స్థాయి తగ్గుతుందనే బాధతో ఈ సలహా ఇస్తున్నాను. చాలా విలువైన సమయం, ధనం వృథా అవుతున్నదని నాకు అనిపిస్తుంది.

మీ నాన్నగారి హయాంలో వారు రాష్ట్ర ప్రజానీకానికి అత్యుత్తమ సేవలందించారు. అలాంటి మంచి కుటుంబం నుంచి వచ్చిన మీరు కూడా సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్నారు. అలాంటి మీరు ఈ రోజున అత్యు

న్నతమైన స్థానంలో ఉన్నారు. మీరు ఇంతకు ముందు ప్రభుత్వ చీఫ్ విప్‌గా ఉన్నప్పుడు మీరు బయాస్డ్‌గా ఉండడంలో తప్పు లేదు. మీరు ఈ సభలో పవిత్రమైన అధ్యక్షస్థానంలో ఉన్న తరువాత మీరు అన్‌బయాస్డ్‌గా ఉంటారని ఆశిస్తున్నాను. మీరు నిష్పక్షపాతంగా ఉంటారని, నిష్కర్షగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, మీరు ఆ స్థానానికి న్యాయం చేకూరుస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను. ప్రతిపక్షం కానివ్వండి, పాలక పక్షం కానివ్వండి, ఆ రెండు పక్షాలు ప్రజాస్వామ్యానికి రెండు కళ్లు అనుకుంటే, వారినిద్దరినీ సమభావంతో కాపాడవల సినది గౌరవ స్పీకర్ మాత్రమే. అదే విధంగా ఉప సభాపతి కూడా వ్యవహరించాలి. నేను మరొక మాట చెప్పదల చుకున్నాను. ప్రజాస్వామ్యం బండి అయితే ఆ బండికి రెండు చక్రాలుగా పాలకపక్షం, ప్రతిపక్షం ఉంటాయి. బండి చక్రాలు రెండూ సమంగా ముందుకు వెళ్లడానికి, ముందుకు సాగడానికి, సజావుగా నల్లేరుమీద బండి లాగా నడవడానికి ఇరుసులాంటి వ్యక్తి మీరు. ఇది మీ బాధ్యత. ఆ బాధ్యతలను, ధర్మాన్ని సక్రమంగా మీరు నిర్వహించాలని కోరుకుంటూ, మీరు ఆ విధంగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చి నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మీరు మంచి క్రికెటర్ అని విన్నాను. రంజీ మ్యాచుల్లో మీరు రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించారని కూడా విన్నాను. మీరు బౌలరో, బ్యాట్స్‌మనో నాకు తెలియదు కానీ.....

(సభలో నవ్వులు)

మీరు క్రీడాకారులు కాబట్టి క్రీడా స్ఫూర్తితో సభలో కూడా వ్యవహరించగలరని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మీరు వేసే బంతులన్నీ పట్టుకుంటాను.

శ్రీ కొణిదెల చిరంజీవి : మీరు క్రీడా స్ఫూర్తిని మాత్రమే తీసుకోవాలి. మీరు అటు బ్యాట్స్‌మెన్‌గా ఉండ వద్దు, ఇటు బౌలర్‌గా ఉండవద్దు, అప్పుడప్పుడు వికెట్ కీపర్‌గా ఉంటే ఉండండి కానీ, మీరు ఇరు పక్షాలను సమానంగా చూసే అంపైర్‌లా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

(సభలో నవ్వులు)

చాలా సంతోషంగా ఉంది. ఎంత సేపటికీ కుడివైపుకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వకుండా ఎడమవైపు కూడా చూస్తూ ఉండాలి. పాలకపక్షం మరియు ప్రతిపక్షం రెండు కళ్లు అన్నారు కాబట్టి రెండు కళ్లను సమభావంతో చూడాలని కోరుతున్నాను. ఈ సందర్భంగా నేనొక రిఫరెన్స్ చేయదలచుకున్నాను. అదేమంటే అధ్యక్ష స్థానంలో ఉన్నవారు ప్రతిపక్షానికే ఎక్కువ సమయం కేటాయించడం ధర్మం. ప్రజా సమస్యలను నిర్భయంగా, నిష్కర్షగా, నిస్సంకోచంగా చెప్పవలసిన బాధ్యత ప్రతిపక్షాలపై ఉంటుంది, కానీ పాలకపక్షానికి అంతగా ఉండకపో వచ్చు. ఎందుకంటే వారికి కొన్ని నియంత్రణలు, ఇబ్బందులు, ప్రతిబంధకాలు ఉంటాయి కాబట్టి వారికి ఆ అవ కాశం లేదు. నిజమైన ప్రజా సమస్యలను ఎలుగెత్తి చాటే అవకాశం మాకు మాత్రమే ఉంటుంది కాబట్టి మాకు ఎక్కువ సమయం కేటాయించాలి. రేపు పొద్దున మీ నియోజకవర్గంలో ఏవైనా ప్రజా సమస్యల గురించి మీ తర పున సభలో ప్రస్తావించేవారు ఉండకపోవచ్చు. కానీ వాటిని ప్రస్తావించే అవకాశం ప్రతిపక్షంగా మాకు ఉంటుంది కాబట్టి ప్రతిపక్షాలకు ఎక్కువ సమయం కేటాయించాలని కోరుతున్నాను. గత వైభవాలను చూసుకుంటే అనగా

శాసనసభ ప్రప్రథమ స్పీకర్ అయ్యదేవర కాళేశ్వరరావుగారి నుంచి సురేష్‌రెడ్డిగారి ఎన్నికవరకు చూసినపుడు ఏక పక్షంగా కాదు గానీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సత్‌సంప్రదాయాలను కొనసాగించాలనే ఉద్దేశంతో, కాంట్రవర్సీ ఉండకూడదనే ఉద్దేశంతో ఆ సత్‌సంప్రదాయానికి మద్ధతు పలికాను. అటువంటి సత్‌సంప్రదాయాలను అందరూ కొనసాగిస్తే బాగుంటుందని నా మద్ధతును ఆవిధంగా తెలియజేశాను. నేను ఈ సభలో మొట్టమొద టగా మాట్లాడుతున్నాను కావున కొంచెం ఎక్కువ మాట్లాడినా అన్యధా భావించవద్దని, తప్పులుంటే క్షమిస్తారని కోరుకుంటూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

డా.కె.రోశయ్య : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ శాసనసభకు సభాపతిగా చిన్న వయసులో ఎన్నికైనవారిలో మొన్నటి వరకు సురేష్‌రెడ్డిగారున్నారు. మీరు కూడా వారికంటె చిన్న వయస్కులని నేను అనుకుంటున్నాను. ఈ సందర్భంగా నేను మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. శాసనసభలో జరిగే చర్చల గురించి, నియమ నిబంధనలు మీకు కరతలామలకమని నాకు తెలుసు. సభా సాంప్రదాయాలను మనం గౌరవించు కుందాం . సభను హుందాగా నడుపుకోవడానికి ప్రయత్నించే మీకు ప్రభుత్వం వైపునుంచి సంపూర్ణ సహకారం ఉంటుంది. అయితే కొన్ని సంధర్భాలలో ఏదైనా జవాబు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంమీద ఉంటుంది కాబట్టి జవాబు చెప్పేందుకు ప్రయత్నం చేయవలసి వస్తుంది. ఇపుడు చిరంజీవిగారు ఒక మాట అన్నారు. రాజశేఖరరె డ్డిగారు, లేకపోతే మరికొందరు కాంగ్రెస్‌వాదులు కాదు మిమ్మల్ని స్పీకర్‌గా కోరుకుని వాంఛించి నామినేషన్ వేసింది. నామినేషన్ వేసినవారిలో పెద్దలు చిరంజీవి గారు కూడా ఉన్నారు. ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కూడా ఉన్నారు. నామినేషన్ వేయకపోయినా కూడా మీ ఎన్నికను ఆమోదించినవారు, హర్షించినవారు చాలా మంది ఉన్నారు. వారందరికీ కూడా పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీ ద్వారా సభలోని సభ్యులందరినీ ప్రభుత్వ పక్షంనుంచి ఒకటే కోరుతున్నాను. సభా కార్యక్రమాల గురించి మనం బీఏసీలో కూర్చొని ఏ నిర్ణయాలు చేస్తామో, ఆ నిర్ణయాలను తు.చ తప్పకుండా అమలుపరచేందుకు ప్రయత్నం చేద్దాం. అలాంటప్పుడు అసలు తగాదాలు రావు, గందరగోళాలు రావు. మనం బీఏసీలో చర్చించుకొనే సందర్భంలో నియమ నిబంధనలు, సాంప్రదాయాలను గమనంలోనికి తీసుకొని నిర్ణయం తీసుకోవలసిన అవసరముంది. సాధారణంగా ప్రజానీ కంలో చట్ట సభలంటే కించిత్ వ్యతిరేక అభిప్రాయం ఏర్పడుతున్న మాట వాస్తవం. కానీ కొన్ని రాష్ట్రాల్లో జరుగు తున్న వాద ప్రతివాదాలను దాటి ఇంకా కొంచెం కొంచెం దగ్గరకు వచ్చినపుడు జరుగుతున్న సంఘటనలు చూసి నపుడు ఓటర్లలో ఒక రకమైన నిరాశ, నిస్పృహ కలగడంతోబాటు ఏమిటీ, ఇది ప్రజాస్వామ్యమా అనే భావన కలు గుతోంది. అటువంటి భావనకు ఆస్కారం లేకుండా ఈ సభను మీరు నడిపించే ఆలోచన చేయాలని కోరుతు న్నాను. మీ ఆలోచనకు పరిపూర్ణమైన మద్ధతును ఇస్తాం. ఇపుడు మీరు స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు అభినందించడమే కాకుండా మీరు స్పీకర్‌గా అయిదు సంవత్సరాల పదవీ కాలం పూర్తి చేస్తున్న రోజున మీరు సభా కార్యక్రమాలను చాలా చక్కగా నిర్వహించారనే మాట మీకు రావాలి. ప్రభుత్వం వైపునుంచి మీకు అన్ని వేళలా నియమ నిబంధనలకు అనుగుణంగా సహకారం ఉంటుందని మరొకసారి వాగ్దానం చేస్తూ, మీకు ఆ సామర్థ్యాన్ని దేవుడు ఇవ్వాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మ.12.30

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్): అధ్యక్షా, పదమూడవ శాసనసభకు స్పీకర్‌గా ఎన్నికైన మిమ్మల్ని హృదయ పూర్వకంగా మా పార్టీ పక్షాన, వ్యక్తిగతంగా అభినందిస్తున్నాను. మీరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు సంతోషిస్తున్నాను. నేను నిన్నటివరకు కూడా మా తెలంగాణాకు చెందిన వ్యక్తి స్పీకర్ అయితే బాగుంటుంది అనుకునేవాణ్ణి. తరువాత ఎక్కడ తృప్తి పడ్డామంటే ఈ గడ్డ మీదనే పెరిగిన బిడ్డగా మీరు నిజాం

కాలేజీలో నేను మీ ముందు ఆలియా కాలేజీలో చదువుకునే రోజులలో మీరు ఎన్ఎస్‌యుఐ తరఫున నేను ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ స్టూడెంట్ యూనియన్ తరఫున ఎన్నికల్లో పోటీ చేసిన సందర్భాలున్నాయి. మీ మీద చాలా బాధ్యతలున్నాయని నేను భావిస్తున్నాను. చిన్న వయస్సులో మీరు స్పీకర్ అయినా మీరు నాలుగు సార్లు శాసన సభకు ఎన్నికైన అనుభవం ఉండటమే కాకుండా నేను ప్రత్యక్షంగా మీ ప్రతిభను మీ తెలివితేటలను చూశాను. మీరు అక్కడ కూర్చుని పుస్తకాలు తీస్తూ ఉంటే ఎంతో అనుభవం ఉందనే భావన నాకు ఉంది. నిజంగా మీ అనుభవం అపారమైనది. కాబట్టి నేను ఏమి కోరుతున్నానంటే ఈ రాష్ట్ర ప్రజానీకం చట్ట సభల మీద విశ్వాసం కోల్పోతున్న సందర్భంలో ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అనేక వర్గాల ప్రజానీకం ముఖ్యంగా అణగారిన వర్గాల ప్రజానీకం ఈ చట్ట సభల ద్వారా ఏ సమస్యలు తీరతాయని భావిస్తున్నారో ఆ భావన కల రూపంలో కాకుండా ఆచరణలో అమలు చేసే దిశగా ఈ సభను సమర్థవంతంగా నడిపిస్తారని నేను వ్యక్తిగతంగా భావిస్తున్నాను.

అధ్యక్షా, మీకు తెలుసు, మాకు ఎక్కువ అనుభవం లేకపోయినప్పటికీ మేము ఈ సభలో మాట్లాడుతున్న సందర్భంలో చాలాసార్లు చెప్పాము, రికార్డుల కోసం మేము మాట్లాడటం లేదు, మేము మాట్లాడుతున్నది కనీసం సమస్య పరిష్కారం అవుతుందనే భావన మాలో వ్యక్తమైంది. కుల వృత్తులకు సంబంధించిన సమస్యలు కావచ్చు, ఇతరత్రా ఏమైనా కావచ్చు, నిజం చెప్పాలంటే ఇంతకు ముందు చిరంజీవి గారు చెప్పినట్లుగా ఈ శాసనసభను ఒక దేవాలయం లాగా ప్రజలు అర్చించే పద్ధతిలో మీరు నడుపుతారనే భావన నాకు ఉంది. మీరు అపారమైన రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం నుంచి వచ్చారు. గతంలో ఉన్న సాంప్రదాయం మీకు తెలుసు. ఒకసారి స్పీకర్‌గా ఎన్నికైన తరువాత వారు ఏ పార్టీకి సంబంధించిన వ్యక్తి కాదు. ఇక్కడ ఉన్న సాంప్రదాయాలను ఇక్కడ ఉన్న ఔన్నత్యాన్ని సభా గౌరవాన్ని కాపాడే బాధ్యత మీ పైన ఉంటుందని నేను భావిస్తున్నాను. సభలోని అన్ని వర్గాల అన్ని పక్షాల సభ్యులను నిరాటంకంగా, నిరభ్యంతరంగా వారి వారి అభిప్రాయాలను వ్యక్తీకరించే అవకాశం తప్పకుండా కల్పిస్తారనే విశ్వాసం మాకు ఉంది. స్పీకర్ గారి ఛైర్ గురించి జవహర్‌లాల్ నెహ్రూ గారు అన్న మాటలు గానీ, తొలి పార్లమెంట్ స్పీకర్ మౌలాంకర్ అన్న మాటలు గానీ మనం గుర్తు చేసుకోవాలి. ఒక్క మాట చెప్పదలచుకున్నాం. "Once a person is elected as a Speaker he is expected to be above politics. In other words he belongs to all the Members or belongs to none".

మీరు అందరి వారు అనే పద్ధతిలో తప్పకుండా వ్యవహరించాలని నేను భావిస్తున్నాను. ఈ 13వ శాసనసభలో సభా సమయం వృధా కాకుండా ప్రజా సమస్యలు చర్చించే వేదికగా తప్పకుండా మీరు నిర్వహించాలని కోరుకుంటూ అదే విధంగా గత 5 సంవత్సరాలుగా మేము కొట్లాడుతున్న మా వెనుకబడిన ప్రాంతమైన తెలంగాణా ప్రాంతానికి న్యాయం చేసే విషయంలో, ఆ చర్చ జరుగుతున్న సందర్భంలో మాకు ఉన్న సమస్యలను ప్రస్తావించే సందర్భంలో మా రెస్క్యూకి వచ్చి మాకు అండగా ఉండాలని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చిన మీకు నమస్కరించి సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI : Hon'ble Speaker Sir, I and on behalf of my Party – All India MIM congratulate you for getting unanimously elected as a Speaker of this House. As we all know, you come from a political family – a political family which has ruled the hearts of the people of Chittoor District. I recall when my father had once seen your father speaking in the House , I asked my father about your father. He recalled and told me that your father late Sri N. Amarnath Reddy was the Co-operation Minister then.

He was a very able and learned man. The very abled father's son has, I am seeing now here in this House, grown up like his father. Once again, I congratulate you and at the same time I also remember seeing you in my childhood days where I was studying in Hyderabad Public School. It is a very happy moment for me because my school-mate is heading the Chair here as Speaker of this House. I recall though I was in the Second Standard, I used to watch you playing cricket. I was closely watching you behind the wickets. Then you were behind the wickets. Today also you are again behind the wickets. You are a Wicket Keeper and you are an Empire.

I have also seen your able leadership and noble qualities as Chief Whip in the previous – 12th Assembly. When a Bill used to come in this House, I remember seeing you sitting upto 11.00 or 11.30 PM requesting all the Members – I was the Floor Leader then also for my Party – to ensure that the Bill has been passed. I have seen how able you are. I earnestly hope that you would discharge this new responsibility as a Speaker with utmost impartiality and uphold the highest traditional values laid down by your predecessors for the last 53 years. On behalf of my Party, I would like to say that we will extend our fullest cooperation for smooth conduct and functioning of this House and also for smooth conduct of proceedings of this House.

With your kind permission, I would like to make a small request to you and also through you to the Hon'ble Legislative Affairs Minister – Mr. Rosaiah. Before having next Session, it would be very good if we have at least a 15 days training programme for all the elected Members – whether he may be a junior or a senior. I think the seniors need more training than the juniors. I am sorry to say so. I am also senior. I have been in this House for the third time. I think I too need training. Probably the new elected Members are shy enough. They don't speak much. Senior will really speak much and we really care and bother about dignity and decorum of the House. At the same time, I am very happy to hear in this House for the first time from my colleague Mr. Chinranjeevi speaking about the people who send us here to raise issues. For the last ten years, I have been telling the same thing. We are for the people. People have sent us with a lot of hope and expectation. But there are hardly any ears listening to me. I am happy that there is one Gentleman. His Party is also there. It is very nice and at the same time I hope and also appeal to you to give an equal opportunity to all the parties irrespective of the fact whether they are larger or smaller parties. I also hope that new comers will also be given opportunity so that they also get a chance to raise issues pertaining to their Constituencies.

One more thing I am very happy to notice that many youngsters got elected. They should also be given more chances. When I was first elected, at that time, there were only a few youngsters. Now, I am happy to see so many youngsters. I hope the youngsters will get good chances and will groom themselves and learn by getting more opportunities. Once again I and on behalf of my party congratulate you for being elected as the Speaker unanimously. I thank you very much for giving me this opportunity. I hope that my words will be taken very seriously by the Hon'ble Minister for Legislative Affairs for conducting classes before commencement of the next Session.

మ. 12.40

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, ఈ 11 వ శాసనసభకు ఏకగ్రీవంగా సభాపతిగా ఎన్నికైనటువంటి మీకు నా హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాను. పోయిన 5 సంవత్సరాలు చీఫ్ విప్‌గా మీరు పనిచేసినటువంటి తీరుతో చాలా ప్రసంశలందుకున్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ వాళ్లుగా మేము మాత్రమే కాకుండా, ఇతర రాజకీయపార్టీలతో కూడా క్లిష్ట సమయాల్లో స్పీకర్ గారికి సహకరించే ప్రయత్నంలో మీరు చూపినటువంటి చొరవ అమోఘమైనటువంటిది. ఇది నేను చెప్పే మాట కాదు. ప్రతిపక్ష నాయకులూ, ప్రతిపక్ష పార్టీల సభ్యులు కూడా అనేక సందర్భాల్లో షేర్ చేసుకున్నటువంటి అభిప్రాయాలు, ఈనాటికి కూడా చెబుతున్నటువంటి అభిప్రాయాలు. చీఫ్ విప్ అంటే దానికి అంత ప్రాధాన్యత వుంది, చీఫ్ విప్‌గా ఇంత పనిచేయడానికి ఆస్కారం వుంది అని గత 5 సంవత్సరాల్లో మీ పనితనం వల్ల మాకందరికీ కూడా చూపించగలిగారు. బయట ప్రపంచానికి తెలియకపోవచ్చు గాని, ఠీజ్జిజిష్కు జ్హి హాఞ్భ మేము అది గమనించామనే మాట చెప్పడానికి సంతోషిస్తున్నాను.

అధ్యక్షా, ఇక్కడ ఒక్క మాట గుర్తుకు తెస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారు రెండవ సారి లాల్ బహదూర్ స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేసే వేదిక ఏర్పాట్లు చూసేటప్పుడు, ఆవాళ మీరు కూడా వచ్చారు, మరికొంతమంది సహచర మిత్రులు కూడా వున్నారు. ఆవాళ స్పీకర్ ఎవరైతే బాగుంటుందనేటువంటి చర్చ జరిగినప్పుడు, నేను ఉన్న పళంగా మీరైతేనే స్పీకర్‌గా బాగుంటుందనేటువంటి మాట అన్నాను. అది ఎందుకో తెలియదుగాని, అదే నిజమైంది. అ భగవంతుడు అప్పుడు బహుశా తథాస్తు అన్నట్లుంది....

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు గారు “ మీ సెలక్షన్ అని చెప్పండి “ అని అనసాగారు)

స్లట ఛ్భిజజ్జీజ్జీజూడ తప్పేముంది. సెలక్షన్ మీరు చేస్తారా? మేమే చేస్తాం, మీరెందుకు చేస్తారు? ©★★ మీరందరూ అక్కడకు (ప్రతిపక్షంలోకి) వచ్చారు. సంబరపడద్దు.★★ you have all again come back here, don't forget it.

(అంతరాయం)

© Expunged as ordered by the Chair.

MR. SPEAKER : Carry on -  Mr. Raghuveera Reddy garu….

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు(నగరి):   కాదు, ఛారిజీట్టర్ఢి ఇక్కడకు వచ్చాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:  ఓకె...  అధ్యక్షా, మీరు ఒక మంచి ప్లానర్.  నేను మూడున్నర సంవత్సరాలు చిత్తూరు జిల్లాకు ఇంఛార్జ్ మంత్రిగా పనిచేసాను.  **The way you functioned yourself** అనేది అక్కడ చూసాను.  అక్కడ జిల్లా అడ్మినిస్ట్రేషన్‌లో గాని, అక్కడ జరుగుతున్నవంటి పథకాలు గాని, కార్యక్రమాలు గాని నేను ఇంఛార్జ్ మంత్రిగా వున్నప్పుడు చాలా సహకరించారు. గతంలో సహకార వ్యవస్థలో వున్నటువంటి పాడిపరిశ్రమ పూర్తిగా చిన్నాభిన్నమైపోతే, దాదాపు 7,8  లక్షల లీటర్ల పాలసేకరణ చేస్తున్నటువంటి అక్కడ పాల డెయిరీ మూతపడితే,  గత 5 సంవత్సరాల్లో మీరు ప్రత్యేకమైన చొరవ తీసుకున్నారు.  ఈ రాష్ట్రంలో ఏ ఒక్క జిల్లాలో కూడా చేయలేదు, మళ్లా ఎవరూ ఊహించలేదు... కేవలం ఆరు రూపాయల పాల ధర ప్రైవేట్ డెయిరీలు చెల్లిస్తున్న తరుణంలో, **you took it as a challenge**.  నాతోగాని, ముఖ్యమంత్రి గారితో గాని, అధికారులతోగాని మాట్లాడి ఈ  ఆరు రూపాయలను కనీసం తొమ్మిది రూపాయలుగా  రైతాంగానికి ఇప్పించాలనే పట్టుదలతో మీరు పనిచేసి, ఇవాళ మళ్లీ ఐ.కె.పి.ల ద్వారా ప్రతి మండలంలో మిల్క్ ప్రాసెసింగ్ సెంటర్లు కూడా పెట్టించి, ఈ రోజు దాదాపు రెండు లక్షల లీటర్లకు పైబడి పాలు, పది రూపాయల ధరతో అదే రైతాంగానికి ఇప్పిస్తూ, ఇంకా ప్రైవేట్ వాళ్లతో కూడా దాదాపు పది లక్షల లీటర్ల పాలకు అంత ఎక్కువ ధర ఇప్పించగలుగుతున్నారు, ఈ రోజు రైతులు తీసుకోగలుగుతున్నారంటే ఆ ఖ్యాతి, ఘనత మీకే దక్కుతుందని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. అంటే మీరొక మంత్రి కాదు.  కేవలం ఒక  శాసనసభ్యుడిగా, చీఫ్ విప్‌గా ఇక్కడే గాని, బయట మీకేమీ అధికారాలుండవు.  కానీ, మీరు చూపించినటువంటి చొరవ, ప్లానింగ్ అనేటువంటిది చాలా  అద్వితీయంగా పనిచేసిందని చెప్పడానికి నేను ఈ సందర్భాన్ని ఉపయోగించుకుంటున్నాను.  బాగా హోం వర్క్ చేస్తారు.  మీరు ఎంత హోం వర్క్ చేస్తారంటే, నాకు బాగా తెలుసు.  మీరు పూర్వాపరాలు తెలుసుకుని, అంతకు ముందేమిటి, ప్రస్తుతమేమిటి, భవిష్యత్తులో ఈ పదం వాడితే ఏవిధంగా వుంటుందనేది మీరు చాలా జాగ్రత్తగా ఆచితూచి నిర్ణయాలు తీసుకోవడం, మీరు మాట్లాడటమనేటువంటిది కూడా చాలా క్లోజ్‌గా ఒక మంచి స్నేహితుడిగా, మిత్రుడిగా నేను అబ్జర్వ్ చేస్తున్నటువంటి విషయం.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు **Right man for the right** ౖపాట్టు అని అన్నారు.  అతను మంత్రిగా చేసినా, విప్‌గా చేసినా, స్పీకర్‌గా చేసినా లేక ఒక అధికార బాధ్యతలు అప్పజెప్పినా ఆ నిర్ణయాత్మక శక్తి చాలా అద్భుతంగా వుంది, బ్రహ్మాండంగా వుంది.  **It has yielded results also**.  అదే విధంగా, ఈ రోజు స్పీకర్‌గా మీరు బాగా చేయగలుగుతారు,  స్పీకర్‌గా ఈ సభా గౌరవాన్ని పెంచగలుగుతారు,  ప్రతిపక్ష వాణిని వినిపించేటప్పుడు, వాళ్లకు కూడా బాగా గైడ్ చేయగలుగుతారు,  మాకు మంత్రులుగా కాని, అధికారంలో వున్నటువంటి వాళ్లంగా మేము కూడా మా వాణిని ప్రపంచానికి వినిపించడానికి మాకు కూడా బాగా గైడ్ చేయగలుగుతారు అనేటువంటి ప్రగాఢమైనటువంటి విశ్వాసం నాకుంది.  ఎందుకో నిన్న, మొన్నటి నుంచే అప్పుడే... చాలా  దురదృష్టకరం.. నేను ఈ సమయంలో దాని గురించి ఎక్కువగా మాట్లాడను గాని... ఓ మచ్చ మీ మీద ముద్ర వేసేటువంటి ప్రయత్నాలు జరుగుతున్నాయి... అది సరైంది కాదు. దయచేసి ఎవరూ ఆ ప్రయత్నం చేయవద్దు అని కోరుతున్నాను.  నేను ఒక్కటే అడుగుతున్నాను. ఇందాకే అందరూ ప్రమాణాలు చేసారు – ఈ సభా సాంప్రదాయాలను లేక ఈ సభకు వున్నటువంటి గౌరవాన్ని పెంచుతామని ప్రమాణం చేసారు.  నేను నాలుగవసారి ఎన్నికయ్యాను. బయట నుంచి కూడా చూసాము. ఒక స్పీకర్ ఎన్నికైన తరువాత

సభాధ్యక్షునితోబాటు, అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లు స్పీకర్‌గా ఎన్నికైనటువంటి వారిని సీటు దగ్గరకు తీసుకువెళ్లడమనేది సాంప్రదాయము, గౌరవం. కానీ, ఈ రోజెందుకో దురదృష్టం కొద్దీ ఎందుకో అది జరుగలేదు. అందుకు నా బాధను వ్యక్తం చేస్తున్నాను. ఇంకోవిధంగా కాదు గాని. నా బాధను మాత్రం వ్యక్తం చేస్తున్నాను. నేను ఇంతవరకు చూసినదాంట్లో స్పీకర్‌గా ఎంపికైనప్పుడు ప్రతిపక్ష నాయకులే మాట్లాడారు, ఈ రోజు మాట్లాడకపోవడం బాధాకరం. నా బాధను వ్యక్తం చేస్తున్నాను. మాట్లాడేటువంటి వాళ్లు కూడా మాట్లాడినటువంటి కొన్ని పదాలు నాకు బాధ కలిగిస్తున్నాయి. నా బాధను రికార్డ్ చేస్తున్నాను. ఇది రికార్డ్ చేయకపోతే తప్పవుతుంది. నేను ఇక్కడ ఒక శాసన సభ్యుడిగా వుండి, ఈ జరిగినటువంటి వాటిని గమనిస్తూ, రికార్డులో నా అభిప్రాయాల్ని, నాకు అవకాశం వచ్చినప్పడు నేను భద్రపరచకపోతే తప్పవుతుంది కాబట్టి నేను వ్యక్తం చేస్తున్నాను. అధ్యక్షా, పోనీ.. ప్రతిపక్ష నాయకులు మాట్లాడలేదు, వాళ్ల తరఫున ఇంకొకళ్లు మాట్లాడారు.

మ.12.50

వారు అభినందనలు తెలుపుతూ ఒక్క మాట, ఒక్క మాట మాట్లాడారా? బాధాకరమైన విషయం అధ్యక్షా, it is not correct. ఇది సభా గౌరవాన్ని పెంచేదా? సభా సాంప్రదాయాన్ని మనం నిలుపుకునేదా?

MR.SPEAKER: Come on, Raghuveera Reddy garu. Please complete.

SRI N.RAGHUVEERA REDDY: Yes sir, I know that, I am closing. మళ్లీ అది గుర్తు చేయడం ద్వారా నాకూ బాదే, మీకూ బాదే, ప్రతి ఒక్కరికీ బాధే . అయినా నేను ఈ సందర్భంగా కోరేది ఒక్కటే, మీరు స్వేచ్ఛగా, మీ విచక్షణతో పని చేయడానికి ఇటువైపు (అధికార పక్షం) నుంచి సంపూర్ణమైన సహకారం ఎప్పుడూ ఉంటుంది. ఎటువంటి ప్రెజర్స్‌కి ఈల్డ్ అయ్యే మనిషి కానే కాదు మీరు. మీరంటే తెలియని వాళ్లు ఆ విధంగా మాట్లాడుకోవచ్చు గాని, నాకు బాగా తెలుసు. కిరణ్ కుమార్ రెడ్డిగారు చిత్తూరు జిల్లాలో ఒక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, పార్టీ అభివృద్ధి కోసం పని చేసే నిమిత్తం, అవతల పార్టీ వాళ్లకు బాధ కలిగించి ఉండవచ్చు. కాని, ఈ రోజు పరిస్థితి వేరు, రోల్ మారింది కదా! ఈ రోజు మళ్లీ మీరు వెళ్లి, మీరేమి పార్టీ కోసం ప్రచారం చేయలేరు కదా? నిజంగా చెప్పవలసి వస్తే, మిమ్మల్ని అక్కడ కూర్చోపెట్టడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి నష్టం అధ్యక్షా. ఎందుకంటే మీరు ఓపెన్‌గా ఎప్పటికప్పుడు, మీడియాతోగాని, మరొకరితోగాని మాట్లాడేవారు. ఆ విధంగా మాట్లాడే, ఒక డైనమిక్ లీడర్‌ని మేము ఇక్కడ లేకుండా, ఆ స్వేచ్ఛను కట్ చేసి, అక్కడ కూర్చోపెట్టడం ద్వారా మా పార్టీకి నష్టమని మేము అనుకొంటున్నాము.

ఈ నేపథ్యంలో నేను ప్రతి ఒక్కరినీ కోరేదేమంటే, ఈనాడు క్రొత్త పార్టీలు వచ్చినాయి. పీఆర్పీ, జయప్రకాష్ నారాయణ గారి పార్టీ (లోక్ సత్తా) వంటి క్రొత్త పార్టీలు వచ్చినాయి. మనందరం కూడా రియలైజ్ అవుదాం. వచ్చే అయిదు సంవత్సరాలలో ఈ సభ యొక్క హుందా తనాన్ని, గౌరవాన్ని పెంచేవిధంగా మనం ప్రవర్తించుకుందాం.

మరొకసారి మీరు బాగా పనిచేయడానికి, నిన్నమొన్నటివరకూ స్పీకర్‌గా పనిచేసిన శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డిగారు బాగా పనిచేసారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో హుందాగా మాట్లాడారు. మొదటి స్పీకర్ నుండి నిన్నమొన్నటి సురేష్ రెడ్డి గారి వరకూ కూడా బాగా పనిచేసారంటే, నిన్న పని చేసినటువంటి స్పీకర్

ఓడిపోయారనే మాట సరైనదా? దురదృష్టం అధ్యక్షా. ఎవరు ఓడిపోలేదు? ఇందిరాగాంధీ గారు ఓడిపోలేదా? ఎన్.టి.రామారావుగారు ఓడిపోలేదా?

ఏది ఏమైనా అధ్యక్షా, నేను మిమ్ములను ఒక్కటే కోరుతున్నాను. మీరు స్పీకర్‌గా బాగా పని చేయండి. ఫ్రీగా పని చేయండి. బ్లాక్ మెయిల్లకుగాని, ఒత్తిడులకు గాని మీరు తలవంచవద్దు. ఈ సభ హుందాతనాన్ని, గౌరవాన్ని పెంచండి. దానికి మా సంపూర్ణ సహకారం ఉంటుందని మనవిచేస్తూ, మరొకసారి, మీకు మా హృదయపూర్వక శుభాకాంక్షలను తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు: అధ్యక్షా, నా పేరు చెప్పి, ©'' ఎలక్ట్ అయ్యారని అన్నారు.

(అంతరాయం)

MR.SPEAKER: If it is in the records, it will be removed from the records.

(అంతరాయం)

శ్రీ జి.మల్లేష్(బెల్లంపల్లి): అధ్యక్షా, భారత పార్లమెంటరీ వ్యవస్థలో మన ఆంధ్రప్రదేశ్ శాసన సభకు అత్యంత గౌరవనీయమైన స్థానం ఉంది. చాలా శాసన సభలలో జరిగిన సంఘటనలను మనం పరిశీలిస్తే, మన శాసన సభకు ఉండే గౌరవం, చాలా ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఇలాంటి, ఆంధ్రప్రదేశ్ శాసన సభకు సరిగ్గా 50 సంవత్సరాలు కూడా నిండని మీరు శాసన సభ స్పీకర్‌గా ఎన్నికవడం మేము హర్షిస్తున్నాం, సంతోషిస్తున్నాం, ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నాం.

సరే, శాసన సభ ఎన్నికలను మీరు చూసారు. అన్ని పక్షాల దూషణలను ముగించుకుని, ముఖ్యమంత్రిగారు ప్రమాణ స్వీకారం చేసారు. మంత్రులు ప్రమాణ స్వీకారం చేసారు. మీరు మంత్రయ్యే జాబితాలో ఉంటారని, మంత్రి అవుతారేమోనని నేను భావించాను. ఎందుకంటే, నేను మీతో కూడా ఈ శాసన సభలో సభ్యునిగా ఉన్నాను. నేను శాసన సభ సభ్యునిగా ఉండటం ఇది నాలుగవసారి. మీరు చీఫ్ విప్‌గా బాధ్యతలు నిర్వహించారు. భిన్నాభిప్రాయాలు ఉండటం సర్వసాధారణమైన విషయం. మీరు చీఫ్ విప్‌గా బాధ్యతలు నిర్వహించినప్పుడు కొంత వివాదాస్పదమైన పాత్ర నిర్వహించినట్లు వార్తలు వెలువడ్డాయి. అది ఏదైనా, ఇప్పుడు శాసన సభ స్పీకర్‌గా ఉండేటువంటిది చాలా ఔన్నత్యంతో, గౌరవంతో కూడుకున్నట్టిది. మీరు ఈ శాసన సభను సరైన ఆర్డర్‌లో, పద్దతులలో నడవ గలరని నాకు నమ్మకమున్నది. ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే, ఇవ్వాళ అధికార పక్షం ఎంత బలంగా ఉందో, ఇవతల ప్రతిపక్ష శాసన సభ్యులు కూడా ఇంచుమించు అదే స్థాయిలో గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. విభిన్న రాజకీయ అభిప్రాయాలు కలిగిన ప్రతినిధులు ఎన్నికైనారు. శాసన సభ సభ్యులంద రి కోరిక ఒక్కటే. నియోజక వర్గాలలోని ప్రజలకు సంబంధించిన సమస్యలను శాసన సభ దృష్టికి తెచ్చి, తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, ఆ సమస్యలను పరిష్కరించాలనే తపనతో వచ్చిన వాళ్లు ఎక్కువ మంది ఉన్నారు. అలాంటి వారికి మీరు అవకాశాలు కల్పించవలసిన సముచితమైన బాధ్యత మీకున్నది. నిజంగా చెప్పాలంటే, మీరు ముళ్లకిరీటం పెట్టుకొని, ఈ సీట్లో కూర్చున్న దాని జాబితాలో లెక్కించాలి.

© Expunged as ordered by the Chair.

మీరు ఇదివరకు చీఫ్ విప్‌గా ఉన్నప్పుడు మీరెంతో బలమైన పాత్ర పోషించారు. అయితే, ఇప్పుడు నిస్పక్షపాతమైన ధోరణితో వ్యవహరించ వలసిన అవసరమున్నది.

ఇందుకు నేనొక ఉదాహరణ చెప్పదలచుకున్నాను. పార్లమెంట్‌లో మొన్నటివరకూ స్పీకర్‌గా ఉన్న సోమనాథ్ ఛటర్జీ గారిని మీరు చూడండి. పార్లమెంట్‌లో ఆయన ప్రతిపక్ష నాయకుడిగా ఉండి, దేశానికి సంబంధించిన అనేకమైన అంశాలను లేవనెత్తి, అనేక సందర్భాలలో సభలో లేవనెత్తిన వివాదాస్పదమైన విషయాలకు సరైన గైడ్‌లైన్స్ చేసినటువంటి వ్యక్తి ఆయన. ఇవ్వాళ స్పీకర్‌గా కూర్చోపెట్టడం వల్ల ఆయన నోరు బందైపోయింది. కాని, ఆయన పార్లమెంట్‌లో అందరినీ సమభావంగా చూసి, ఆదర్శవంతమైన పాత్ర నిర్వహించడం జరిగింది. నేను ఈ సందర్భంగా మరో మాట మనవిచేయవలసిన అవసరముంది. గౌరవనీయులు డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారికి, గెలిచినటువంటి ప్రభుత్వానికి **స్పీకర్‌ను** ఎంపిక చేసుకునే పూర్తి స్వేచ్ఛ, అధికారం ఉన్నది. ఆ విషయం మాకు తెలుసు. మీరే ప్రతిపాదించాలి, మీరే ఎంపిక చేయాలి. బై మిస్టేక్, ఆ బై మిస్టేక్ కూడా లేకుండా ఉంటే, ఇంకా హుందాగా ఉండేది. ఎందుకంటే, వారంటే ఇక్కడ చెడు భావం అనేది లేదు. వారంటే, గౌరవ భావమున్నవారమే. కాకపోతే, కొంచెం సమయాభావం వల్ల మీరు ఒకసారి ఈ శాసన సభకు ఎన్నికైన వివిధ పక్షాలకు సంబంధించిన సభ్యులను మాటవరసకు పిలిచి, ఇది మనం చేద్దామంటే, గ్రీన్ సిగ్నల్ పోయేటువంటి అవకాశం ఉంటుంది. అది లేకపోవడం కొంచెం విచారకరంగా ఉన్నది. అది కాకుండా, ఒక సత్ సాంప్రదాయాన్ని మీరు నెలకొల్పితే ఇంకా బాగుండేది.

కేంద్ర ప్రభుత్వాన్ని నిర్వహించే డా. మన్మోహన్ సింగ్ గారు, శ్రీమతి సోనియా గాంధీ గారిని ఆదర్శంగా తీసుకొని మీరు పనిచేస్తున్నారు. ఇవ్వాళ్ల వారు భారత పార్లమెంట్‌లో ఒక మంచి నూతన అధ్యాయాన్ని సృష్టించారు. ఈ ఇంటి మీద కాకి ఆ ఇంటి మీద వాలదు, ఆ ఇంటి మీద కాకి ఈ ఇంటి మీద వాలదు. భారతీయ జనతా పార్టీకి, కాంగ్రెస్ పార్టీకి అంతటి వైరుధ్యమున్నది. అయినప్పటికీ కూడా వారితో మాట్లాడి, స్పీకర్ స్థానం కాంగ్రెస్ పార్టీ తీసుకున్నది. అదేవిధంగా డెప్యూటీ స్పీకర్ స్థానాన్ని బిజేపీకి వదిలేసింది. అది నిజంగా ఆదర్శపూరితమైనది. అది శాసన పార్లమెంటును కంట్రోల్ చేయడానికి చాలా ఉపయోగపడుతుంది. ఇక్కడ మనం మాట్లాడుకున్నంత తేలికగా, సునాయాసంగా సభా కార్యక్రమాలు జరుగుతాయో, లేదో అనే ఆందోళన నాకున్నది. నేను కూడా ఈ శాసన సభలో నాలుగవ సారి సభ్యునిగా ఉన్నాను. ఒక్క విషయం నేను స్పీకర్‌గారికి మనవి చేయదలచాను. స్పీకర్‌గారు పక్షపాతరహితంగా ఉండటానికి, నిజంగా సమయస్ఫూర్తితో స్పందించవలసిన అవసరమున్నది.

నేను ఈ సందర్భంగా ఒక విషయం గుర్తుచేస్తాను. గౌరవనీయులు శ్రీ ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా అటువైపు ఉన్నారు. అప్పట్లో స్పీకర్‌గా శ్రీ జి.నారాయణరావుగారు ఉన్నారు. ప్రతిపక్ష నాయకులుగా బహుశా డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారే అప్పుడు ఉండి ఉండవచ్చు. అప్పుడు ఒక సమస్య వచ్చింది. ఆ సమస్య ఏమిటంటే, కారంచేడులో దళితుల మీద జరిగినటువంటి సంఘటన. అయితే, బిఏసీలో ఏమనుకున్నారంటే, ఫ్లోర్ లీడర్లే మాట్లాడి, మిగతా సమయాన్నంతా ఇతర కార్యక్రమాలకు వినియోగంచాలనుకున్నారు. దురదృష్టవశాత్తూ, ఫ్లోర్ లీడర్లలో కూడా ఇవ్వాళ దళితులెవ్వరూ లేరు. అప్పుడు స్పీకర్‌గా ఉన్న శ్రీ జి.నారాయణరావు గారితో నేను ఒక చిన్న మాట చెప్పాను. దళితులు అనేక మంది ఇక్కడ మాట్లాడేవాళ్లు ఉన్నారు. వాళ్లకు కూడా అవకాశమివ్వండని చెపితే, ఆయన స్పందించి, వాళ్లకు

అవకాశమిచ్చారు. అప్పుడు మంచి చర్చ జరిగింది, ఫ్రూట్‌ఫుల్ డిస్కషన్ జరిగింది. నేను ఈ సందర్భంగా మనవిచేసేదేమిటంటే, కార్మిక సమస్యలు, రైతాంగ సమస్యలు, వ్యవసాయ కార్మిక సమస్యలు, ప్రాజెక్టుల సమస్యలు, సామాజిక వర్గాల అభివృద్ధికి సంబంధించిన సమస్యల వంటి అనేక అంశాలు చర్చకు రావాల్సిన అవసరమున్నది.

మ.1.00

నేను ఈ సందర్భంలో ప్రత్యేకంగా కోరేది ఏమిటంటే ఇవ్వాళ మీరు ప్రతిపక్షాల రెస్క్యూకి రావలసిన అవసరం వున్నది, అంతేకాకుండా సభా సమయాన్ని కాపాడవలసిన అవసరం కూడా వున్నది. అధికార పక్షం నుంచి రన్నింగ్ కామెంటరీ తగ్గించుకోమని నేను నమస్కరిస్తూ కోరుతున్నాను. అదే విధంగా ప్రతిపక్షాలకు సంబంధించిన విషయాలలో వాళ్లు ఎవరైనా కావాలని సభకు అంతరాయం కల్గించాలని ప్రయత్నం చేస్తే దానికి సంబంధించిన చట్టాలు, శాసనాలు వున్నాయి, వాటిని మీరు వినియోగించుకునే అవకాశం వున్నది. మాకు ఈ శాసన సభలో చాలా అనుభవం వున్నది. సభలో యుద్ధ వాతావరణం ఏర్పడినప్పుడు ఇద్దరిని సముదాయించడం కమ్యూనిస్టులకు తల మీద భారమయింది. అలాంటిది మీరు అందరిని దృష్టిలో పెట్టుకుని అందరికీ ప్రజా సమస్యల మీద చర్చించేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున, మా ఎమ్మెల్యేల తరఫున హృదయపూర్వకంగా మిమ్మల్ని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ దానం నాగేందర్ :- అధ్యక్షా, పదమూడవ శాసన సభకు మీరు స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినందుకు నేను మిమ్మల్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. గతంలో పదవ శాసన సభకు మనమిద్దరం ఒకేసారి ఎన్నుకోబడటం జరిగింది. అప్పటినుంచి మనం అపోజీషన్‌లో వున్నా, మీకు పార్టీ ఏ రకమైన బాధ్యత ఇచ్చినా ఆ బాధ్యతను విస్మరించకుండా ఎంతో బాధ్యతాయుతంగా ఆ పాత్రకే గౌరవం తెచ్చే విధంగా మీరు పని చేశారు. ఇంతకు ముందే మన గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా పదమూడవ అసెంబ్లీకి స్పీకర్‌గా మీరు ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన తర్వాత భారత దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ ఒక రోల్ మోడల్‌గా వుండాలని, అందరికి గౌరవాన్ని తెచ్చే విధంగా మీ పాత్రను పోషించాలని చెప్పడం జరిగింది. ఈ శాసన సభలో స్పీకర్‌ను ఎన్నుకునేందుకు ఒక సంప్రదాయం వుంది. ఇప్పుడే కాదు గతంలో కూడా తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు శ్రీమతి ప్రతిభా భారతి స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినప్పుడు కాంగ్రెస్ పార్టీ అపోజిషన్‌లో వున్నప్పుడు మన నాయకుడైన డా.వై.యస్.రాజశేఖర్‌రెడ్డి గారు సభా గౌరవాన్ని పాటించి ఒక స్పీకర్‌ను అభినందించే సంప్రదాయం వుండేది.

రోజా రూల్ పొజీషన్స్ గాని కౌల్ అండ్ షక్దర్‌లోని సంప్రదాయాల గురించి మాట్లాడే వ్యక్తులే ఈ రోజు సంప్రదాయాన్ని కించపరిచే విధంగా ప్రవర్తించడం జరిగింది, అది చాలా బాధాకరంగా వుంది. అయితే వ్యక్తిగతంగా ఎవర్నీ విమర్శించాలనే ఉద్దేశం కాదు, ఎప్పుడైతే శుభమా అని ఒక కార్యక్రమాన్ని మొదలు పెట్టినప్పుడు ఆ సంప్రదాయాన్ని పాటించవలసిన గురుతరమైన బాధ్యత అందరిపైనా వున్నది. అంతే గాకుండా చిరంజీవి గారు ఒక మాట చెప్పడం జరిగింది. ఆ మాట మీద కూడా మనం దృష్టిని కేంద్రీకరించవలసిన అవసరం వున్నది. ఈ సభలో సమయాన్ని దృష్టిలో వుంచుకొని ప్రతి నిమిషానికి అయ్యేటటువంటి ఖర్చును కూడా మనం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వున్నది. అయితే మిగతా వారు ఒకరున్నా ఇద్దరున్నా వారు సమయాన్ని ఎంత వృథా చేస్తున్నారన్న విషయాన్ని కూడా మీరు గమనించాలి. దీనితో పాటు అపోజిషన్ యొక్క

పాత్ర ఏ రకంగా వుండాలి, కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ ఇచ్చినప్పుడు ఇక్కడ వున్నటువంటి అధికార పక్షం నుండి తప్పకుండా దాని మీద స్పందన వుంటుంది. నిర్మాణాత్మకంగా అపోజిషన్ యొక్క రోల్ వుండాల్సిన బాధ్యత వుంది. ఆ రకంగా ప్రతిపక్షం కూడా వారి పాత్ర చక్కగా నిర్వహించాల్సిన బాధ్యత వుంది.

అధ్యక్షా, మీరు ఒక స్పోర్ట్స్ మెన్‌గా గాని లేకపోతే గతంలో చీఫ్ విప్‌గా మీరు పోషించినటువంటి పాత్ర గాని అదే విధంగా ఇక్కడ వున్నటువంటి వారి పాత్ర విషయంలో కూడా మీరు ఎప్పటికప్పుడు మీ దృష్టిని కేంద్రీకరిస్తారని మాకు నమ్మకం వుంది. అందుకనే కాంగ్రెస్ పార్టీ తరఫున ఏకగ్రీవంగా అంటే అందరికీ సహకారం వుంటుందనే ఉద్దేశంతోనే మిమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకోబడటం జరిగింది. మీ పాత్రను పోషించడంలో తప్పకుండా మీరు ఒక రోల్ మోడల్‌గా వుంటారని మాకు నమ్మ కం, విశ్వాసం వున్నది. మీరు తప్పకుండా పదమూడవ శాసన సభకు వన్నె తెచ్చే విధంగా పని చేస్తారనే నమ్మకం మాకు వున్నది. మిమ్మల్ని ఎవరైనా ఉద్దేశపూర్వకంగా కించపరచినా దాన్ని మీరు ఏ రకంగా తిప్పికొట్టాలో ఆ విధంగా తిప్పి కొట్టాలని, దానితోపాటు మీరు ఇక్కడ ఏకగ్రీవంగా ఎన్నుకోబడినందుకు నేను నా తరఫున మరియు మా అందరి తరఫున మీకు అభినందనలు తెలియజేస్తూ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనసా వాచా వేడుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి :- అధ్యక్షా, మీరు ఈ రోజు శాసన సభాపతిగా ఎన్నికై బాధ్యతలు తీసుకున్న సందర్భంగా నేను మీకు ముందుగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ప్రజల వలన, ప్రజల చేత, ప్రజల కొరకు కొనసాగేటటువంటి ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసన సభాపతి పాత్ర అత్యంత ముఖ్యమైనది. సభలో ప్రతి క్షణం కూడా ప్రజల గురించి చర్చించే వాతావరణం ఏర్పరచడంలో జన హితమే తప్ప వ్యక్తిగతమైన దూషణలకు అతీతంగా సభ సజావుగా నడపడంలో సభాపతిగా మీరు మీ బాధ్యతలు సమర్థవంతంగా పోషించాలనేదే నా ఆకాంక్ష. తల్లి తన బిడ్డలను ఏ రకంగా సమానంగా చూస్తుందో ఈ రోజు మీరు సభాపతి స్థానంలో కూర్చున్న తర్వాత ప్రతిపక్షం, అధికార పక్షం అనే తేడా లేకుండా అందరినీ సమ దృష్టితో చూడాలని నేను ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను. ప్రజల కోసం, ప్రజల పక్షాన మాట్లాడటం కోసం అధికార బలం కల్గినటువంటి ప్రభుత్వ పక్షం ఇష్టారాజ్యంగా ప్రవర్తించాలనుకున్నప్పుడు మీరు ప్రతిపక్షాలకు అండగా నిలవాలి. అధికార పక్షం కన్నా మాట్లాడే అవకాశం ఎక్కువగా ప్రతిపక్షాలకు ఇవ్వాలని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

సభాపతిగా మీరు ఇప్పుడు అధికార పక్షం కాదు. మీరు ఇకనుంచి ప్రజా పక్షం అనే విషయాన్ని తప్పకుండా నిరూపిస్తారనే విశ్వాసం నాకున్నది. సభా సమావేశాలు అయిపోయిన తర్వాత ఒక్కసారి మనం వెనక్కి చూస్తే ఫలప్రదమైన చర్చలు జరిగాయా అనే విషయాన్ని కూడా మనం ఆలోచన చేయాలి. పంతాలకు, పట్టింపులకు మనం పోకూడదు. అర్థవంతమైన తీర్మానాలు కనిపించాలే తప్ప అనవసరమైన రాద్ధాంతాలు వుండకూడదు. మన రాష్ట్ర ప్రజలు ఇంతకు ముందు చెప్పినట్లుగా మా డబ్బుతో జరుగుతున్న శాసన సభా సమావేశాలు మాకు న్యాయం చేశాయని రాష్ట్ర ప్రజలు భావించాలే తప్ప వీళ్లను ఇంకెంత కాలం భరించాలి భగవంతుడా అని మనల్ని ఎన్నుకున్న ప్రజలు రోజు అనుకోకుండా వుండాలని చెప్పి నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఇటీవలి వరకు లోక్‌సభ స్పీకర్‌గా వున్న సోనాథ్ ఛటర్జీగారి పని తీరును మనం ఒకసారి అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. సి.పి.ఐ(యం) పార్టీలో యాభై సంవత్సరాలు పని చేసిన తర్వాత కూడా మరి ఈరోజు సి.పి.ఐ(యం) విషయంలో కూడా శాసనసభలో మాట్లాడుతున్నప్పుడు ఏ రకంగా ఆయన ప్రవర్తించారో మనమందరం ఆదర్శంగా తీసుకోవలసిన అవసరం వున్నది. ఇందుకోసం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాన సందర్భంగా సోమనాథ్ ఛటర్జీగారిని పార్టీ నుండి సస్పెండ్ చేసినప్పుడు వారు ఒక మాట అన్నారు. నన్ను సస్పెండ్ చేయడమేమిటి, నేను ఏరోజైతే స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించానో ఆరోజు నుండి పార్టీతో నాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఆ రకంగా ఈ రోజు మీకు ఏ పార్టీతో సంబంధం లేదు. మీరు దయచేసి వచ్చే అయిదు సంవత్సరాల వరకు మీరు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారని నేను భావిస్తున్నాను.

మ. 1.10

ఆ రకంగా మీరు తప్పకుండా, ఈ రోజు కాంగ్రెస్ పార్టీకి అతీతంగా అన్నీ పార్టీలను కలుపుకుని, అంటే సభలోని 294 మంది శాసన సభ్యులను కలుపుకుని ఈ సభా అధ్యక్ష స్థానాన్ని మీరు చక్కగా నిర్వహిస్తారని చెప్పి నేను అనుకుంటున్నాను. అదే విధంగా గతంలో అటు వైపు నుండి కొన్ని సైగలు వచ్చాయి. కాబట్టి మీరు అటు వైపు ఇప్పుడు తక్కువగా చూడాల్సివుంది. శ్రీ కె. రోశయ్య వైపు గానీ లేకపోతే అటువైపు కూర్చున్నటువంటి నాయకుల వైపు గానీ చూడడమే కాకుండా, సభలోని ఇతర పార్టీ సభ్యులవైపు మరియు ప్రతిపక్ష పార్టీల సభ్యుల వైపు కూడా చూడవలసిందిగా మిమ్మల్ని నేను కోరుతున్నాను. ఎందుకంటే, ఈ రోజు సభాపతి స్థానం కత్తి మీద సాము లాంటిదనే విషయం సభ్యులందరికి తెలిసిందే. గతంలో స్పీకర్‌గా శ్రీ సురేష్ రెడ్డి గారు సభను నిర్వహించినప్పుడు వారు ఎంత ఇబ్బంది పడ్డారో మాకు తెలుసు. అనేక రకాలుగా వారు ఎంతో నిక్కచ్చిగా ఆరోజుల్లో స్పీకర్ స్థానంలో వుండి పనిచేసినటువంటి వ్యక్తి, గతంలో వారు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్న విషయం అందరికి తెలిసిందే. ఆఫ్ ది రికార్డ్ అనేక రకాలుగా వారిని నిందించారు. నిందించినప్పటికినీ, వారు ఏరోజు కోపం తెచ్చుకోకుండా, మనస్సులోనే వాటిని దిగమింగి పనిచేసిన విషయాన్ని నేను ఈ సందర్భంగా మీకు గుర్తుకు తెస్తున్నాను. ఎందుకంటే శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారు కూర్చున్నటువంటి స్థానంలో మీరు ఇప్పుడు కూర్చున్నారు. ఆరోజు నుండి ఈ రోజు వరకు సుమారు పదహారు మంది శాసన సభ్యులు మన రాష్ట్రంలో సభాపతులుగా పనిచేశారు. తమరు పదిహేడవ శాసన సభ సభాపతిగా వచ్చారు. దయచేసి తప్పకుండా మీరు మంచి శాసన సభ సభాపతిగా పేరు తెచ్చుకోవాలని చెప్పి నేను మిమ్మల్ని కోరుతున్నాను. అదే విధంగా మీరు యువకులు, విద్యావంతులు, రైతు కుటుంబం నుండి వచ్చారు, రాజకీయ కుటుంబం నుండి వచ్చారు, మరీ ముఖ్యంగా క్రికెట్ క్రీడారంగం నుండి వచ్చినవారు మీరు. అందులో మీరు వికెట్ కీపర్. కానీ మీరు మా బాల్స్ అంటే ప్రతిపక్ష పార్టీ సభ్యుల బాల్స్‌ను మాత్రమే పట్టుకుని, మంత్రులు వేసే బాల్స్‌ను వదలొద్దని చెప్పి నేను ఈ సందర్భంగా మిమ్మల్ని కోరుతున్నాను. వికెట్ కీపర్‌గా మంత్రులు వేసే బాల్స్‌నైనా, ప్రతిపక్ష పార్టీ సభ్యులు వేసే బాల్స్‌నైనా ప్రజల సంక్షేమం కోసం అందరు సభ్యులు వేసే బాల్స్‌ను పట్టుకోండి. అందరిని సమానంగా కూడా చూడాల్సిందిగా నేను ఈ సందర్భంగా మిమ్మల్ని కోరుతూ, అదే విధంగా అప్పుడప్పుడు బౌన్సర్స్ కూడా వస్తుంటాయి. కాబట్టి మీరు ఆ బాల్స్‌ను కూడా సరిగ్గా పట్టుకుని ఎందుకంటే సభలో మిమ్మల్ని ఏ సభ్యుడైనా బాధించే విధంగా మాట్లాడినా మీరు స్పోర్ట్స్‌మెన్ కాబట్టి, వాటిని ఒక స్పోర్ట్స్‌మెన్ స్పిరిట్‌తో పరిగణనలోనికి తీసుకుని, శాసన సభకు మరియు సభా గౌరవాన్ని పెంచే విధంగా మీరు వ్యవహారిస్తారని, ప్రవర్తిస్తారని నేను కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అధ్యక్షా, పదమూడవ శాసన సభలో పదహేడవ స్పీకర్‌గా మీరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు, నేను మిమ్మల్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను, అదే విధంగా రాష్ట్రంలోని చిత్తూరు జిల్లా నుండి శాసన సభలో సభాపతిగా ఎన్నికైన వారిలో మీరు రెండవ వ్యక్తి కావడం గమనార్హం. గతంలో శ్రీయుతులు అగరాల ఈశ్వర రెడ్డి గారు, ఈ సభలో సభాపతిగా పనిచేశారు. ఇప్పుడు మీరు చిత్తూరు జిల్లా నుండి శాసన సభకు ఎన్నికకాబడి, సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు, నేను చిత్తూరు జిల్లా తరుఫున, ఆంధ్ర రాష్ట్రం తరుఫున మీకు అభినందనలు తెలుపుకుంటున్నాను. నేను ఈ దఫా నాలుగవ పర్యాయం శాసన సభ్యురాలుగా చిత్తూరు జిల్లా నుండి ఎన్నుకోబడి ఈ సభలో అడుగిడడం జరిగింది. నేను నాలుగు పర్యాయాలు చూశాను. ఎవరైనా సభ్యుని స్పీకర్‌గా ఎన్నుకున్నప్పుడు, సభ ఎంతో ఆహ్లాదకరంగా, అన్ని రకాల పక్షాలు ఇటు పాలక పక్షం కానివ్వండి, ప్రతిపక్షం కానివ్వండి సభాపతిని అందరూ అభినందిస్తూ, అదే విధంగా స్పీక ర్‌తో వున్నటువంటి అనుబంధాల్ని మరియు ఇతర ముఖ్యమైన విషయాలను వారితో చెప్పు కుంటూ, సభను నిర్వహించేటప్పుడు వారికి కావల్సినటువంటి ధైర్యాన్ని, సంతోషాన్ని కలిగించేటట్టుగా ఎంతో ఆహ్లాదకరంగా మనం గతంలో సభను జరుపుకునేవారం. కానీ ఈ రోజు చాలా దురదృష్టకరం. ఎందుకంటే మొట్టమొదట్లో సభ అంత ఆహ్లాదకరంగా మొదలవలేదు. కానీ నేను నా వరకు గతంలో మీతో జరిగినటువంటి కొన్ని అనుభవాల్ని తమరితో చెప్పదలచాను. మొట్టమొదట, 1986వ సంవత్సంలో నేను అమెరికా దేశం నుండి అప్పుడే క్రొత్తగా రావడం జరిగింది. మీది రాజకీయ కుటుంబం కాబట్టి, 1987వ సంవత్సరంలో మీ తండ్రిగారు చనిపోయినందున, చిత్తూరు జిల్లాలోని వాయల్పాడు నియోజకవర్గానికి బై ఎలక్షన్ జరిగింది. అప్పుడు, శ్రీయుతులు కీ.శే. జలగం వెంగళరావు గారు మా తండ్రి గారికి ఒక ఉత్తరం వ్రాస్తూ, మీ అమ్మాయిని వాయిల్పాడు బై ఎలక్షన్‌కు తప్పకుండా పంపించండని వారు చెప్పడం, అదే సందర్భంలో నేను తొలిసారిగా రాజకీయంగా మీ నియోజకవర్గంలో మీతో పాటుగా నేను కలిసి తిరగడం జరిగింది. అప్పటి నుండి మీ కుటుంబంతో మా కుటుంబానికి ఎటాచ్‌మెంట్ వుంది. అప్పటి నుండి నేను మీతో పాటే వరుసగా నాలుగవ పర్యాయాలు శాసన సభకు పోటి చేసి, మూడు పర్యాయాలు ఎన్నికై, ఒక పర్యాయం ఓడిపోవడం కూడా జరిగింది. కానీ, గతంలో మీరు ఎప్పుడు బుక్స్ తీసుకుని, మ్యాజిక్ మార్కర్‌తో లెక్కల్ని సరిదిద్దుకుంటూ వున్నప్పుడు నేను చూసి తమరిని మ్యాజిక్ మాస్టర్ అని పిలుస్తుండేదాన్ని. ముఖ్యమంత్రిగారి వెనుక చేరి, మీరు చీఫ్ విప్‌గా పనిచేస్తున్నప్పుడు, అన్ని జిల్లాల నుండి అన్ని లెక్కలు తెప్పించి, ఎక్కడెక్కడ ఏమి, ఏ విధంగా జరుగుతుందనే విషయాల్ని మీరు అంతా వ్రాసి ముఖ్యమంత్రిగారితో చెబుతున్నప్పుడు, నేను ముఖ్యమంత్రిగారితో 'మా లెక్కల మాస్టర్' గారని చెబుతూ వుండేదాన్ని. ఆ విధంగా చీఫ్ విప్‌గా మీ బాధ్యతల్ని చాలా చక్కగా నిర్వర్తించారు. కానీ, ఈ రోజున మిమ్మల్ని చూసి ప్రతిపక్షాలు భయపడుతున్నాయి. అలా భయపడాల్సిన పనిలేదు. ఎందుకంటే మీరు చీఫ్ విప్‌గా అప్పుడు నిర్వర్తించిన పాత్ర వేరు, ప్రస్తుతం ఇప్పుడు తమరు నిర్వర్తించబోయే పాత్ర వేరు. ఇప్పుడు మీరు శాసన సభలో సభాపతిగా ఆసీనులైన స్థానం వేరు కాబట్టి, మీకు అందరూ సమానమేననే విషయాన్ని వారు తొందరగా తెలుసుకోకుండా, మొదటి రోజునే భయపడడమనేది వారికి అంత మంచిదికాదనిపిస్తుంది. కాబట్టి, ప్రతిపక్ష పార్టీల సభ్యులు చెప్పినట్టుగా వారి వాణిని సభలో బాగా వినిపించేటట్టుగా వారు అడిగారు. నేను అడిగేది ఒక్కటే. ఏమిటంటే మహిళా సభ్యురాళ్లందరూ ప్రతి సారి కూడా ఇటు వైపు వాళ్లు, అటు వైపు వాళ్లు చెబుతుండేది వింటూ వుంటాం. కానీ మా వాణిని వినిపించే సందర్భం, పరిస్థితి గతంలో ఎప్పుడూ రాలేదు. ఎందుకంటే వాళ్లు మాట్లాడుతూ వుంటుంటే, చూస్తూ వుండడమే తప్ప, మేము ఎప్పుడు వీళ్లు, వాళ్లు సభలో గొడవ పడుతూ వుంటే ప్రత్యక్ష సాక్షులుగా చూస్తూ కూర్చోవడం తప్ప, మా వాణిని మేము ఎప్పుడు సభలో వినిపించిన సందర్భాలు లేవు. మా ఫీలింగ్స్ కూడా వుంటాయి కాబట్టి, ఈ సారి మీరు సభాపతి స్థానంలో

ఆసీనులైనందున, గౌరవ ముఖ్యమంత్రిగారు ఏ విధంగానైతే మహిళల్లో వున్నటువంటి శక్తి సామర్థ్యాలను గుర్తించి, వారికి ఏ విధంగా నైతే సముచిత స్థానం ఇచ్చారో, అదే విధంగా మీరు కూడా ఈ సభలో జరిగేటటు వంటి విషయాలపై మాట్లాడే అవకాశం మాకు, మా వాణిని సభలో వినిపించే అవకాశాన్ని మీరు ఇవ్వాలని నేను కోరుకుంటున్నాను. గతంలో మీరు ఛీఫ్ విప్‌గా మీ బాధ్యతను చాలా చక్కగా నిర్వర్తించారు, అదే విధంగా శాసన సభలో సభాపతిగా చక్కగా బాధ్యతల్ని నిర్వర్తించి, రాష్ట్రానికి మంచి సభాపతిని చిత్తూరు జిల్లా అందించిందనేటటువంటి గౌరవాన్ని మీరు చిత్తూరు జిల్లాకు తీసుకురావాలని కోరుకుంటూ, ఈ అవకాశాన్ని నాకు ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు అర్పిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి(మిర్యాలగూడ): అధ్యక్షా, పదమూడవ శాసన సభకు పదహేడవ స్పీకర్‌గా మీరు ఈరోజు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు నేను మా పార్టీ తరుపున ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఇంతకు ముందు కొంత మంది గౌరవ సభ్యులు, మీరు సభాపతిగా ఎన్నిక కాబడడానికి అందరు సభ్యులు సహకరించలే దని మాట్లాడారు. అందరం సహకరించబట్టే , ఏకగ్రీవంగా ఎన్నుకోబడి, ఇప్పుడు తమరు ఆ స్థానంలో ఆసీనులై నారు. దాన్ని గమనించాలని చెప్పి ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఆ గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ శాసన సభను రాబోయే ఐదు సంవత్సరాలు నడిపించడమనేది మీకు నిజంగా 'కత్తి మీద సాము' లాంటిది. ఎందుకంటే సభలో ప్రస్తుతం బలమైనటువంటి ప్రతిపక్షం కూడా వున్నది. 130 మంది వివిధ పార్టీ లకు చెందినటువంటి శాసన సభ్యులు ప్రతిపక్షంలో వున్నారు. కాబట్టి తమరు సభను చాలా జాగ్రత్తగా, నిష్పక్షపా తంగా నడిపిస్తారని మేము ఆశిస్తున్నాం. మీరు ముఖ్యంగా సభకు క్రొత్త ఒరవడి అనే దాన్ని ఈ ఐదు సంవత్స రాల్లో తీసుకురావాల్సి వుంది. మీరు శక్తి వంతులు, బాగా చదువుకున్న వారు, మీ శక్తి సంతటినీ కూడా అందరికి ఉపయోగపడే విధంగా మీరు ఉపయోగించాలనేదే మేము కోరుకునేది. మీ శక్తి సంతను ఒక వైపే ఉప యోగించడం కాకుండా, అన్ని పక్షాలకు, అందరికి ఉపయోగపడే పద్ధతిలో మీ ప్లాను, మీ ఆలోచన, మీ శక్తి, మీ సమర్థత అంతా కూడా ఆ విధంగా వుండాలని, వుంటుందని చెప్పి మేము ఆశిస్తున్నాము. ప్రధానంగా ఏమి టంటే నేను కూడా ఈ దఫా మూడవ పర్యాయం శాసన సభకు సభ్యునిగా ఎన్నుకకాబడినాను. రన్నింగ్ కామెంట్రీ అనేదానికి సభ్యులు దయచేసి ఫుల్ స్టాప్ పెట్టాలి. గౌరవ మంత్రులు సభలో ప్రస్తావించేటప్పుడు ఇటు ప్రతిపక్షం నుండి వినిపించే రన్నింగ్ కామెంట్రీకానివ్వండి, ఇక్కడి ప్రతిపక్ష సభ్యులు మాట్లాడేటప్పుడు అటువైపు పాలకపక్షం నుండి వినిపించే రన్నింగ్ కామెంట్రీ కానివ్వండి, అటువంటి వాటిని చూసేవారికి చాలా అస హ్యంగా కనిపిస్తున్నాయి. సభా సమయమంతా కూడా వృధా అవుతూ వున్నది. సభ్యులు వ్యక్తిగత దూషణలకు ఫుల్‌స్టాప్ పెట్టాల్సి వుంది. వ్యక్తిగత దూషణలు కానీ, తరువాత రాజకీయ ఆరోపణలు ఏమైనా వుంటే బయట మనకు అనేక రకాలైన వేదికలున్నాయి. వాటిని బయట చేసుకోవడానికి మనకు అవకాశాలున్నాయి. కానీ ఈ చట్ట సభలో అటువంటి వాటికి తావు లేదు. ఎందుకంటే కోట్లాది మంది రాష్ట్ర ప్రజలు మన వైపు చూస్తున్నారు. ప్రజా సమస్యలనేవి సభలో చర్చించబడాలి. రైతాంగ సమస్యలు కానివ్వండి, కార్మికుల సమస్యలు కానివ్వండి, పేద ప్రజల సమస్యలు కానివ్వండి, మైనారిటీ ప్రజల సమస్యలు కానివ్వండి, ఆ సమస్యల పైన సభలో చర్చ జరుగుతుంది. ఈ చట్ట సభలో వారికి న్యాయం జరుగుతుందని బయట ప్రజలు ఆశిస్తూ ఎదురు చూ స్తుంటారు. కానీ ఇక్కడ మాత్రం జరిగేది ముఖ్యంగా ఏమిటంటే కొంత మంది గౌరవ సీనియర్ సభ్యులు, నాయకులు, మంత్రులుగా వున్నటువంటి వారు, సీనియర్ నాయకులైన ప్రతిపక్షాల నుండి కూడా ఇబ్బందులు వస్తున్నాయి. కానీ నేను ఎవరిని ఉద్దేశించి మాట్లాడడం లేదు. ఈ చట్ట సభ అనేటటువంటిది గౌరవప్రదంగా, సాంప్రదాయ పద్ధతుల్లో, ప్రజలు మెచ్చేవిధంగా, ప్రజా సమస్యలను చర్చించే విధంగా సభ జరిగినట్లైతే, అటు

పాలక పక్షానికి, ఇటు ప్రతిపక్షాలకు గానీ, మరీ ముఖ్యంగా సభను నిర్వహించే మీకు గానీ గౌరవం పెరుగుతుంది తప్ప మరొకటి కాదు.

ము.1.20

నేను ఎవర్ని కూడాఉద్దేశించి అనడంలేదు. ఈ చట్ట సభ అనేటటువంటిది గౌరవప్రదంగా సాంప్రదాయ పద్ధతిలో ప్రజలు మెచ్చే విధంగా ప్రజాసమస్యలు చర్చించేటటువంటి పద్ధతిలో జరిగితే, పాలక పక్షానికి, ప్రతిపక్షాలకు కాని, సభ నడిపిస్తున్నటువంటి మీకు కాని, గౌరవం పెరుగుతుందే తప్ప మరొకటి కాదు. ముఖ్యంగా నా సూచన ఏమంటే, మీరు ఏదో ఒక రోజు సభ నడిచేటటువంటి తీరుపైన ప్రత్యేకంగా చర్చ పెట్టండి. సభను హుందాగా నడపడానికి ప్రతి పార్టీ సభ్యులు ఆయా పార్టీ సభ్యుల ప్రవర్తనను కంట్రోల్లో పెట్టుకోవాలి. మంత్రిగారు మాట్లాడుతున్నప్పుడు, మేము నోట్ చేసుకొని తరువాత క్లారిఫికేషన్స్ అడగాలి. మేము మాట్లాడుతున్నప్పుడు వారు కూడా నోట్ చేసుకొని, తరువాత సమాధానం చెప్పాలే తప్ప, ఇక్కడ మాట్లాడుతుంటే అక్కడ లేచి రన్నింగ్ కామెంటరీ చేయరాదు. అప్పుడు మాత్రమే ఈ సభ అనేది సక్రమమైన పద్ధతిలో నడుస్తుంది. మీరు సమర్ధవంతులు. శక్తివంతులు, చదువుకున్నవాళ్లు, చట్టాల గురించి తెలిసినవాళ్లు కాబట్టి, ఇవి అన్ని కూడా మీకు సభను నడపడంలో ఉపకరిస్తాయి. మీ శక్తి సామర్ధ్యాలను వినియోగించి సభలోని అన్ని పక్షాల వారికి న్యాయం జరిగే విధంగా నిష్పక్షపాతంగా ఉండి సభను హుందాగా నడిపించి కిరణ్ కుమార్‌రెడ్డిగారు ఒక మంచి స్పీకర్‌గా 5 సంవత్సరాలు సభను నడిపించారనే ఒక మంచి పేరుని సంపాదిస్తారని ఆశిస్తున్నాము. అటువైపు నుంచి ఆలోచించాలని తెలియచేస్తున్నాను.

డా.పి.రవి(పూతలపట్టు): అధ్యక్షా, గౌరవ శాసనసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికకాబడి, అధ్యక్షస్థానంలో మీరు కూర్చున్న సందర్భం చాలా సంతోషదాయకం. ఏకగ్రీవ ఎన్నికకు ప్రతిపక్షం సహకరించినందుకు వారికి కూడా ధన్యవాదాలు తెలుపుతున్నాను. మీ నాన్నగారు మా నాన్నగారు మంచి స్నేహితులుగా ఉండేవారు. ఆ పరిచయంతోనే నేను కూడా స్నేహం మీతో కొనసాగిస్తున్నాను. స్పీకర్ పదవికి మీరు ఎలివేట్ అయితే బాగుంటుందని రఘువీరారెడ్డిగారు కూడా చెప్పడం జరిగింది. మీరు చీఫ్ విప్‌గా ఉన్న సందర్భంలో స్పీకర్‌గారిని చీఫ్‌విప్‌గారు నడుపుతున్నారా అనే ప్రశ్న పేపర్లో కూడా రావడం జరిగింది. ఆ రోజు రాబోయే సభలో మీరు స్పీకర్ పదవి చేపడతారు అనే ఆలోచన కూడా నాకు వచ్చింది. అనుకున్నట్లుగానే స్పీకర్ పదవి మీకు దక్కింది. ఈ ఐదు సంవత్సరాలు సభను బాగా నడపాలని ఆకాంక్షిస్తున్నాను. మీరు చీఫ్‌విప్ పదవిని సమర్ధవంతంగా నిర్వహించారు. అదే విధంగా స్పీకర్ పదవినికూడా నిర్వహిస్తారని, ఆ శక్తిని మీకు భగవంతుడు ఇవ్వాలని ప్రార్ధిస్తూ-ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

డా.జయప్రకాష్‌నారాయణ్: అధ్యక్షా, ఈ 13వ శాసనసభకు సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మనసారా మీకు అభినందనలు తెలియచేస్తున్నాను. మీలో సమయస్ఫూర్తి, అనుభవం, విషయ పరిజ్ఞానం వుంది. ఈ మూడింటిని సభను హుందాగా నడపడంలో మీరు ఉపయోగిస్తారన్న విశ్వాసం మా అందరికి వుంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో మీ పదవికి విశిష్టమైన గౌరవం వుంది. ప్రభుత్వ నాయకుడు ముఖ్యమంత్రి. సభాపతిగా మీరు, న్యాయ వ్యవస్థ అధిపతిగా ప్రధాన న్యాయమూర్తి ఉంటారు. మీ ఇద్దరు సమఉజ్జీలుగా ఉంటారు. ఈ సభా కాలం పూర్తిఅయిన తరువాత కూడా, ఒకవేళ ఏ కారణంగానైనా ఒకవేళ రద్దైనప్పటికీ మళ్లీ కొత్త సభ కొలువుదీరే వరకు మీ పదవి వుంటుంది. రాజ్యాంగం ప్రత్యేకంగా ఉన్నత స్థానంలో

పెట్టడానికి కారణం మీరు సభ్యులందరి పక్షాన ఉండడానికే అని తెలియజేస్తున్నాను. ఇవాళ తొలిరోజునే కొన్ని అపశృతులు దొర్లాయి. కులాల ప్రస్తావన సభలో వచ్చింది. దురదృష్టకరం. రాగద్వేషాలు, కక్షలు కార్పణ్యాలు బయట వుండవలసినవి సభలో కనిపిస్తున్నాయి. కొత్తగా ఏర్పడిన ఈ సభలో దాదాపు సగం మంది కొత్త వాళ్లు వున్నారు. వారు నేడు ఈ సభలో బేంబేలు ఎత్తిపోతున్నారు. ఎంతోఉత్సాహంతో పోరాటం చేసి మేము ఇక్కడకు వస్తే, ఈ గందరగోళం ఏమిటి అని చెప్పి వారు అనుకొంటున్నారు. వారి భయాన్ని మీరు పోగొడతారన్న విశ్వాసం మాకు వుంది. గతజల సేతుబంధనాన్ని మనం వదిలివేయాలి. అధ్యక్ష పీఠాన్ని మేము అంతా గౌరవించాలి. ఈ స్థానం విలువ ఏమిటో మీకు తెలుసు అన్న విశ్వాసం మాకు అందరికి వుంది. అన్ని పక్షాలకి, అన్ని భావాలకి, జనం గుండెఘోషకి గౌరవం ఇవ్వడం మీ బాధ్యత. ఆ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తారన్న విశ్వాసం మా అందరికి వున్నది. ఇందాక సిపిఐ నాయకులు చెప్పిన దానితో నేను పూర్తిగా అంగీకరిస్తాను. జాతీయ స్థాయిలో సాంప్రదాయాన్ని మళ్లీ పునరుద్దరించినట్లుగా, ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగారు అందరు సభాపక్షనాయకులతో కలసి చర్చించి ఉపసభాపతి పదవిని ప్రతిపక్షాలకు కేటాయించినట్లైతే చాలా హుందాగా వుంటుందని తెలియజేస్తున్నాను. అన్ని పక్షాలకు, ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి శ్రేయస్కరంగా అవుతుంది. ఈ సూచనను మీరు అంతా పరిశీలిస్తారని ఆశిస్తున్నాను. ఇది ప్రజల విశ్వాసాన్ని పొందిన సభ. ఈ సభలో చర్చల పట్ల కాలక్రమేణ ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. సభలో మంచిప్రమాణాలలో చర్చ జరుగుతోంది అన్న విశ్వాసం ప్రజలకు కలగాలి. మనం అంతా ఒకే దేశానికి చెందినవాళ్లం, ఒకే రాష్ట్రానికి చెందిన వాళ్లం, ఒకే రాజ్యాంగం గొడుకు క్రింద వున్నవాళ్లం. ఒకే లక్ష్యం కోసం పనిచేస్తున్న వాళ్లం . ఈ కక్షలు కార్పణ్యాలను, రాగద్వేషాలను వదిలి ఉమ్మడి లక్ష్యం కోసం పనిచేస్తున్నామనే స్పృహ అందరికి కలిగే విధంగా మీరు మాకు స్ఫూర్తిని ఇస్తారని చెప్పి మనసారా ఆశిస్తున్నాను. చివరి అంశం, కొన్ని కీలకమైన ఘట్టాలు వుంటాయి. ఖచ్చితంగా ప్రతి సభలో వుంటాయి, ఈ సభలో కూడా వుంటాయి. మీ మీద చాలా భారంపడుతుంది, సభా హక్కులను కాపాడటంలో, ఎవరైనా సభలో అనుచితంగా ప్రవర్తిస్తే వారిని మందలించడం, లేదా శిక్షించడం కాని రాజ్యాంగంలో 10 షెడ్యూలు క్రింద పార్టీ పిరాయింపులకు పాల్పడితే, వారిని బహిష్కరించడం వంటి బాధ్యతలు మీ మీద చాలా వుంటాయి. ఆ సందర్భంలో మీరు విజ్ఞతను ప్రవర్తిస్థారన్న విశ్వాసం మాకు వున్నది. మీరు ఎంత చేసినా అందర్ని సంతృప్తిపర్చలేరు. కొందరికి అసంతృప్తి వుంటుంది. కాని మీ విజ్ఞతను రాష్ట్రప్రజలందరూ చూస్తారు. భవిష్యత్తు మార్గదర్శకంగా వుంటుందని ఆశిస్తూ ఈ సభ నిర్వహణ ద్వారా, జన విశ్వాసాన్ని చూరగొనడంలో మీరు కృతకృత్యులౌతారని ఆశిస్తున్నాను. ఈ సభ నిర్వహణలో మీకు మా అందరి సహకారం వుంటుందని తెలియజేస్తున్నాను. మరొకసారి మిమ్ములను అభినందిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.రామచంద్రారెడ్డి(రాయదుర్గ్): అధ్యక్షా, ఈ 13వ శాసన సభకు మీరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మిమ్ములను మనసారా అభినందిస్తున్నాను. జిల్లా రాజకీయాలో చాలా అన్యోన్యంగా మీ తండ్రిగారితో గతంలో నేను పనిచేయడం జరిగింది. వారు చేపట్టిన శాఖలు అన్ని కూడా సమర్దవంతంగా నిర్వహించారు. ఒక ఆదర్శప్రాయుడిగా మన జిల్లాలో చెప్పుకోవడం జరుగుతోంది. గతంలో లోకసభ స్పీకర్ అనంతశయనం అయ్యంగార్, సభకు వన్నెతెచ్చే విధంగా పనిచేయడం జరిగింది. మరి మన శాసన సభలో అగిరాల ఈ శ్వరరెడ్డి గారు కూడా అదే విధంగా పనిచేయడం జరిగింది. మీరు కూడా వారి స్థాయిలో తప్పనిసరిగా పనిచేస్తారని, మీకు భగవంతుడు ఆ శక్తిని ఇవ్వాలని నేను కోరుకొంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి(వనపర్తి): అధ్యక్షా, ఇవాళ మీరు స్పీకర్‌గా ఎన్నికైన సందర్భంలో అనేకమంది సభ్యులు మిమ్ములను అభినందిస్తూ మాట్లాడారు. స్పీకర్‌గా ఎన్నికకాక ముందు మీరు చీఫ్‌విప్‌గా పనిచేశారు. 1994-99 మధ్య కాలంలో చీఫ్‌విప్‌గా పనిచేసే అవకాశం, అదృష్టం నాకు వచ్చింది. నార్మల్‌గా చీఫ్‌విప్‌గా గవర్నమెంటును డిఫెండ్ చేస్తారనే ఒక వాదన వున్నది. ఇవాళ మీ పాత్ర మారింది, సభయొక్క హుందాతనాన్ని, గౌరవాన్ని పెంచడంలో మేము అంతా కూడా మీకు సహకరిస్తాము, మీ నుండి కూడా మేము అదే ఆశిస్తున్నాము. ఈ సభలో మొదటి నుంచి స్పీకర్లను మనం చూసినట్లయితే అయ్యదేవర కాళేశ్వరరావుగారు, పెద్దలు శ్రీపాదరావుగారు, యనమల రామకృష్ణుడు, ప్రతిభా భారతి, అనేక మంది వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టారు. భారతదేశంలోనే తొలిసారిగా మన శాసన సభ కార్యక్రమాలను లైవ్‌టెలికాస్టు చేశాము. ఈ రోజు లైవ్ టెలీకాస్ట్‌ని తొలగిస్తారన్న ఒక ఆలోచన ప్రజల్లో కూడా చోటుచేసుకొని బయట చర్చ జరుగుతోంది. కనుక, ఈ విషయాన్ని మీరు పరిగణలోకి తీసుకోవాలని నేను మిమ్ములను కోరుతున్నాను.

మ.1.30

సార్, అదేవిధంగా మమ్మల్ని ప్రతిపక్షం అని అంటున్నారు, కాదు సార్. మేము ప్రజల పక్షంగానే ఇక్కడికి వస్తాం. ప్రజల కోసమే మాట్లాడుతాము. ప్రజలకు సంబంధించిన అంశాలనే లేవనెత్తడానికి ప్రయత్నం చేస్తాం. opposition has got a say, Government has got a way. సో, మేము వారికి మార్గాలు ఉన్నాయని చెప్పుతాము. నార్మల్‌గా స్పీకర్ అట్టు వైపు నుంచే వస్తారు సార్. కాని, అట్టు వైపు నుంచి వచ్చాక మీరు మధ్యకు వచ్చారు. మీరు ఇక మధ్యలో ఉండాలని మేము ఆశిస్తాం. సమానంగా చూడాలని మేము ఆశిస్తాం.

మిస్టర్ స్పీకర్: శోభా నాగిరెడ్డి గారు మాట్లాడండి.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి: అధ్యక్షా, మధ్యకు వచ్చేసరికే మీరు ఇట్లా మధ్యలో ఆపివేస్తే ఎట్లా సార్?

మిస్టర్ స్పీకర్: చాలా మంది ఉన్నారు. టైమ్ మెయిన్‌టెయిన్ చేయవలిసిన అవసరం వుంది.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి: సార్, మంచిగా చెబితే మిమ్మల్ని అభినందిద్దామని అనుకున్నాను. ఎందుకంటే నేను మీ కంటే ముందుగా చీఫ్ విప్‌గా చేశాను. అక్కడికి ఆగిపోయాను. మధ్యలో సార్ నన్ను పార్లమెంట్‌కు పంపిస్తే పోయి వచ్చాను. మీరు అక్కడికి (అధ్యక్ష స్థానానికి) వచ్చారు, మిమ్మల్ని అభినందిద్దామని ఉన్నది.

MR.SPEAKER: All the best for the next time.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి: అధ్యక్షా, దేవుడు ఉన్నాడు, ప్రజలు ఉన్నారు, మా నాయకుడు ఉన్నాడు.

(సభలో అంతరాయం)

సార్, దీని వల్లనే ఇబ్బందులు వచ్చాయి. చాలా మంది మంత్రులు అనేది మరిచిపోతున్నారు. దానిని కొంచెం మీరు అప్పుడప్పుడు వాళ్లకు గుర్తు చేయండి. సార్, నేను కొన్ని సూచనలు చెబుతాను.

MR.SPEAKER: Today is the first day.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి సార్, మిమ్మల్ని అభినందిస్తూ మీ మంచి సహకారం ఆశిస్తున్నాము. ప్రజల కోసం రెండు, మూడు మాటలు చెబుతాను. నేను పార్లమెంట్‌లో పని చేసి వచ్చాను సార్, అక్కడ కమిటీ సిస్టమ్ చాలా బాగా పని చేస్తుంది. మనకు కూడా కమిటీలు వున్నాయి. ఆ కమిటీ సిస్టమ్‌ను స్ట్రెంగ్తెన్ చేయడానికి ఏదైనా అవకాశం వుందోమో, ఒకసారి అధ్యయనం చేస్తే బాగుంటుదోమో మరి. గతంలో కూడా నేను ఇదే హౌస్‌లో మాట్లాడినప్పుడు బయట ఈ కమిటీ సిస్టమ్‌ను, పార్లమెంట్ గురించి కూడా మనం బయట అనుకున్నాం. ఈ కమిటీ సిస్టమ్‌ను కూడా స్ట్రెంగ్తెన్ చేయడానికి కూడా ఒకసారి ఆలోచన చేయమని, నేను గత అయిదేళ్లలో రికార్డులలో చూశాను. 304లో చర్చకు వచ్చిన సందర్భాలు చాలా తక్కువ అనిపించినాయి.

మిస్టర్ స్పీకర్: దీని తర్వాత బీఏసీ వుందండి. దానిలో మాట్లాడుకుందాం.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి సార్, నేను బీఏసీ కి రాను కదా, అందుకనే ఇక్కడ ఒక మాట చెబుదామని అనుకున్నాను. వద్దా సార్. వద్దా సార్.

MR.SPEAKER : Finish it first. ఇప్పుడు రంగా రెడ్డి గారు ఒక రోజు సెషన్ పెడదామని అంటున్నారు. అది కూడా consider చేస్తాం. ఎట్లా House Functioning అనేది please finish it first.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి సార్, మనసులో వేరే భావంతో రాలేదు.

మిస్టర్ స్పీకర్: నాకు తెలుసు. మీరు మనస్ఫూర్తిగానే మాట్లాడారు.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి సార్, నార్మల్‌గా ఏమంటే స్పీకర్ గారిని అక్కడ కూర్చొబెట్టి మీరు చాలా గొప్ప వారు, మీ చరిత్ర అది ఇది అది కొంచెం సిరియస్ సార్, అట్లాకాకుండా కొంచెం భిన్నంగా చెప్పే ప్రయత్నం. మీరు గొప్ప వారే, అదే సమయంలో కొంచెం గొప్ప పనులు చేసే క్రమములో, మా లాంటి చిన్న చిన్న వాళ్ల సలహాలు కూడా తీసుకుంటారేమో అని నేను చెప్పే ప్రయత్నం చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: థ్యాంక్స్ అండి. శోభా నాగిరెడ్డి గారు మాట్లాడండి.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి సార్, అభినందిచే సమయంలో కూడా ఇన్ని అడ్డుకట్టలు వుంటాయా? ఒకే ఒక మాట చెప్పి ముగిస్తాను. నా నుంచి కూడా అభినందనలు వుంటాయి. బాలయోగి గారి ఒక ఉదంతం నేను కోట్ చేస్తాను సార్. లోక్‌సభలో ఓటింగ్ జరుగుతుంది. Trail of strength ఆయన అనుకుంటే ఆ

రోజు ఎన్‌డిఏ ప్రభుత్వం నిలబడుతుంది. కాని, ఆయన అనుకోలేదు. ఓరిస్సా కు సంబంధించిన చీఫ్ మినిష్టర్‌గా వున్న వ్యక్తి ఎంపీ గా వచ్చి ఓటు వేస్తే కూడా నిబంధనల ప్రకారం పోయాడు. కాని, తాను రూలింగ్ పార్టీని సమర్ధించి గవర్నమెంట్‌ను నిలబెట్టాలని బాలయోగి గారు అనుకోలేదు. ఒక ఓటుతో వాజ్‌పేయ్ గారి ప్రభుత్వం పడిపోయిన ఉదంతాన్ని కూడా ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను. అంతటి ఉదాత్తమైనటువంటి నిర్ణయాలు తీసుకున్న వారిని కూడా మీరు ఆదర్శంగా తీసుకోమని చెబుతూ నేను మిమ్మల్ని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి(ఆళ్లగడ్డ): అధ్యక్షా, ఈ 13వ శాసన సభలో 17వ స్పీకర్‌గా ఏకగ్రీవంగా మీరు ఎన్నిక అయినందుకు ప్రజా రాజ్యం పార్టీ తరపున మీకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా మీరు ఒక మంచి రాజకీయ కుటుంబం నుంచి వచ్చి, నాలుగు సార్లు శాసన సభ్యులుగా ఎన్నికై ఎంతో రాజకీయ అనుభవం వున్నటువంటి వారు. మీతో పాటు నేను రెండు సార్లు ఎంఎల్‌ఏ గా వున్నప్పుడు మీ సమయ స్ఫూర్తికాన్వండి, మీ చాకచక్యం కానివ్వండి ఎన్నో సందర్భాలలో నేను గమనించడం జరిగింది. అటువంటి అనుభవం వున్నటువంటి వ్యక్తులు మీరు తప్పకుండా ఆ చెయిర్‌కు న్యాయం చేస్తారని, మేము నమ్ముతున్నాం. ఈ రోజు అయ్యదేవర కాళేశ్వర రావు గారి గురించి అందరూ చెప్పుకుంటున్నారంటే, వారి విగ్రహాన్ని మన ఎంఎల్‌ఏ క్వార్టర్స్‌లో పెట్టుకొని గుర్తు చేసుకుంటున్నామంటే మరి అటువంటి వ్యక్తిగా మీరు కూడా ఈ 13వ శాసన సభలో ఒక మంచి పేరు తెచ్చుకోవాలని, ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకొని వచ్చే దాంట్లో ప్రతిపక్షాలు ప్రధాన పాత్ర పోషిస్తుంటాయి. కాబట్టి వారికి అవకాశం ఇచ్చే దాంట్లో మీరు ముందుండాలని, ఎప్పుడైతే ప్రజా సమస్యలు చర్చకు రావో, అప్పుడు ఒక నియంతృత్వ దోరణి సాగుతుంది. కాబట్టి అటువంటి వాటికి అవకాశం ఇవ్వకుండా, ప్రజా సమస్యలు చర్చకు తీసుకొని వచ్చే దాంట్లో ప్రతిపక్షాలకు ప్రధానమైనటువంటి అవకాశాలు ఇవ్వాలని చెప్పి కోరుతున్నాను., అదేవిధంగా సిపిఐ నాయకులు ఒక మంచి సూచన చేశారు. ఈ సభను ఏ విధంగా నడుపుకోవాలనే దాని మీద పూర్తిగా ఒక రోజు చర్చకు పెట్టి, వాటన్నింటిని కూడా అందరు సభ్యులు కూడా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఈ రోజు ప్రజాస్వామ్యంలో ఈ చట్ట సభల మీద ప్రజలకు నమ్మకం పోయి, ఒకలాంటి నిర్లిప్తత వస్తా వుంది. ఆ నిర్లిప్తతను పోగొట్టి ప్రజలలో మళ్లీ నమ్మకం కలిగించే విధంగా ఈ సభను మీరు నడిపించాలని చెప్పి, అదేవిధంగా చిరంజీవి గారు చాలా చక్కగా చెప్పారు, క్రీడా స్ఫూర్తితో మీరు వ్యవహరించాలనిచెప్పి మిమ్మల్ని కోరుకుంటూ, మీకు ప్రతి పక్షాలలోని అందరి సహకారం తప్పకుండా వుంటుందని తెలియజేసుకుంటూ, మరొకసారి మీకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసుకుంటు ముగిస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, మీరు 13వ శాసనసభకు 17వ స్పీకర్‌గా ఎన్నిక అయినందుకు మేము అంతా గర్వపడుతున్నాం. దీనికి కారణం మీరు మాకు సహచరులు కావడం, ఒకేసారి శాసనసభకు ఎన్నిక కావడం, గడిచిన 20 సంవత్సరాలుగా కలిసి పనిచేయడం, మీకు స్నేహితులుగా వుండడం, మా స్నేహితుడు ఒక స్పీకర్ అంత స్థాయికి ఎదిగాడని చెప్పుకోవడానికి సంతోషంగాను, గర్వంగాను వుందని మనవి చేసుకుంటున్నాను. ఒక వ్యక్తికి ఒక స్థానానికి ఎంపిక జరిగినప్పుడు ఈ సభలోనే కాకుండా, బయట కూడా మీ ఎంపిక తర్వాత అనేక మంది ప్రజా జీవితంలో వున్నటువంటి వారు, శాసన సభ్యులు కాలేనటువంటి వాళ్లతో కూడా మాట్లాడినప్పుడు బయట గమనిస్తున్నటువంటి విషయాలు ఈ సందర్భంగా చెప్పక తప్పదు. ఈ ఎంపిక చాలా సమంజసంగా వుందని, సరైన వ్యక్తిని ఎంపిక చేశారనే వాదన బయట వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దానికి కారణం గడిచిన సభలలో శాసన సభ్యునిగా మీరు శాసన సభ్యుడిగా మీ బాధ్యతను

నిర్వర్తించడంలోనూ మీరు చూపినటువంటి శ్రద్ధ. అది ప్రతిపక్షంలోని, పాలక పక్షంలోని సభ్యుడిని గాని, మీరు ఇతర సభ్యులందరికి ఆదర్శంగా వుండేటటువంటి పద్ధతి మీలో వుంది. అది ఎవరు అంగీకరించినా, అంగీకరించకపోయినా గడిచిన మూడు శాసనసభలలో ఏనాడు మీరు శాసనసభకు పనిచేస్తున్న కాలంలో రాకపోవడం అన్నది లేదు. ఒకసారి ఆలోచన చేయండి. మీ ఎంపిక ఎంత అప్రాప్రియేట్‌గా వుందంటే శాసనసభ జరుగుచున్నప్పుడు కూడా అనేక మంది ఇతరత్రా పని ఒత్తిడి వల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లుతుంటారు. కాని, మీరు ఏనాడు శాసనసభ జరుగుతున్న కాలంలో హౌస్ విడిచి పెట్టి బయటికి వెళ్లిన సందర్భం లేదు. నేను ఎందుకు చెబుతున్నానంటే ఇది అంతా ప్రజలు బయట గమనిస్తున్నారు. మనమే కాదు ఇలాంటి నిర్ణయాలు గురించి తెలుసుకునేది ప్రజలు స్పష్టంగా చెప్పారు. అనేక మంది సహచరులు చెప్పారు. శాసన సభ పట్ల గౌరవం, ఆ చర్చల పట్ల ఆసక్తి, ఒక సభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తించడంలో చూపినటువంటి శ్రద్ధ. ఇవి అన్ని ఎంపికలో బయట అనేక మంది చర్చించుకున్నటువంటి సందర్భాన్ని ఈ సందర్భంగా చెప్పక తప్పదు. అదే కాకుండా మీరు శాసన సభాపతిగా విజయవంతం అవుతారని నా కొలీగ్స్ అందరూ ఇక్కడ చెప్పారు, అందులో అనుమానం ఏమీ లేదు. ఎందుకు చెప్పుతున్నానంటే రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం నుంచి వచ్చారు. మంచి విద్యను అభ్యసించినారు.

Đèþ$.1.40

మీకు నాలుగు శాసనసభల పాటు అంటే ఇరవై సంవత్సరాల కాలంగా అనుభవం ఉంది. ప్రత్యేకంగా శాసనసభ కార్యకలాపాల్లో పాల్గొనాలనే ఆసక్తి మీకు స్వతహాగా ఉంది. ఇంతకంటే ఒక వ్యక్తిని ఇటువంటి స్థానానికి ఎంపిక చేసినప్పుడు చేయవలసిన కొలమానాలు ఏమి ఉంటాయి? ఈ సభలో ఉన్న మా అందరికే గాక, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ కూడా ఈ ఎంపిక సరి అయినది అనే నిర్ణయాన్ని ప్రకటించారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. సభలోని కొత్త సభ్యులందరికీ తప్పనిసరిగా అవకాశాలు రావాలి. నేడు ఒక శాసనసభ్యుని తాలూకా పెర్‌ఫార్మెన్స్‌ను బయట తన ప్రాంతాల్లో ఎంపిక చేసినటువంటి వారు అంచనా వేయడానికి, శాసనసభలో వారు పాల్గొన్నటువంటి తీరు, వారు వివిధ చర్చల్లో స్పందిచినటువంటి తీరు ఒక కొలమానంగా ఉంది కనుక ఎక్కువమంది సభ్యులకు అవకాశం వస్తే మంచిదని నేను కూడా అభిప్రాయ పడుతున్నా ను. అది మీ ఒక్కరి వలనే సాధ్యం కాదని కూడా నాకు తెలుసు. శాసనసభలో బాధ్యత వహిస్తున్నటు వంటి వివిధ పార్టీలకు చెందిన నాయకులు కొత్త సభ్యులకు అవకాశం ఇవ్వడానికి పురిగొల్పితే మీరు కూడా ఆ బాధ్యతను మరింత సులువుగా నిర్వహించగలరని నా అభిప్రాయం. ప్రతిపక్షానికి సరయిన సమయం ఇవ్వాలనే విషయంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో, శాసనసభలో, పార్లమెంటులో కాని వారికి సరయిన సమయం రావాలనే విషయంలో నేను ఎప్పుడూ డిస్ప్యూట్ చేయను. కాని, గడచిన ఐదు సంవత్సరాలలో రూలింగ్ పార్టీలో ఉన్నటువంటి మంత్రివర్గ సభ్యునిగా నాకు ఉన్న అనుభవం ఏమిటంటే, అనేక పక్షాలతో ఏర్పడినటువంటి సభలో, సభ్యులు భిన్నమైన అభిప్రాయాలను ప్రజలు మనసుల్లో పెట్టుకున్నప్పుడు అధికారంలో ఉన్న వారికి కూడా దాని గురించి స్పష్టంగా ప్రభుత్వం తరపు నుంచి ప్రభుత్వ అభిప్రాయాలను తెలుపుకొనే సమయం సందర్భం లేకపోతే కష్టమని నేను అభిప్రాయపడుతున్నాను. చాలా సందర్భాలలో ఇక్కడ నాలుగు పక్షాలు, నాలుగు రకాల విషయాలను చెప్పి వెళ్లిపోయి, తర్వాత పాలకపక్షం తాలూకా అభిప్రాయాలను తెలియనీయకుండా ఉండాలనే ప్రయత్నం జరుగుతున్నప్పుడు నాకు చాలా సందర్భాలలో ఆవేదన కలిగింది. అది లేకుండా చూడాలని, స్పీకర్ అంటే కేవలం ప్రతిపక్షాలకు మాత్రమే అవకాశాలు ఇవ్వడం ద్వారా మాత్రమే ఈ వ్యవస్థను బలోపేతం చేస్తున్నారనే వాదనతో నేను అంగీకరించేది లేదని, ప్రజలు ఎన్నుకొని అధికారాన్ని ఇచ్చినటువంటి వారి

అభిప్రాయాలను తెలుసుకొనే హక్కు కూడా ప్రజలకు ఉంది కనుక దానికి మీరు సహకరించాలని, అలాంటి సందర్భాలు రాజకీయ ఎత్తుగడలుగా భావించి అవకాశాలను ఇస్తూ ఉండాలని ఈ సందర్భంగా మనవి చేస్తూ, తప్పని సరిగా ఈ బాధ్యతలు నిర్వర్తించడంలో అందరి ప్రశంసలు పొందుతారనే అభిప్రాయంతో ఏకీభవిస్తూ, విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: సభలో ఇంకా చాలా మంది మాట్లాడాలని అనుకుంటున్నారు. వేరే అంశాల్లో ఖచ్చితంగా వారికి అవకాశం ఇస్తాను. కొత్త సభ్యులు 20 నుంచి 25 మంది వరకు స్లిప్స్ పంపించారు. కాని సమయం అయినది కాబట్టి నేను ముఖ్యమంత్రి గారికి, అదే విధంగా ప్రతిపక్ష నాయకుడికి, ప్రతిపక్ష పార్టీ తరపున మాట్లాడిన అశోక గజపతిరాజు గారికి నా ధన్యవాదాలు. వారు నా కన్నా స్కూల్లో సీనియర్, అసెంబ్లీలో కూడా సీనియర్. అదే విధంగా చిరంజీవి గారికి, జయప్రకాశ్ నారాయణ గారికి, రాజేంద్ర గారికి, రంగారెడ్డి గారికి, మల్లేష్ గారికి, కిషన్‌రెడ్డి గారికి, నాతోపాటు నాలుగు సార్లు ఎన్నుకోబడిన మంత్రులు రఘువీరారెడ్డి గారికి, ధర్మాన ప్రసాద రావు గారికి, పెద్దలు రోశయ్య గారికి, అక్బరుద్దీన్ ఓవైసి గారికి నా కృతజ్ఞతలు. వారితో నాకు స్పెషల్ అఫిలియేషన్ ఉంది. వారు, నేను ఒకే స్కూల్ నుండి వచ్చాము. అందరు మిత్రులు, సోదర సోదరీమణులు, శాసనసభ్యులు మీరు చెప్పిన దానికి నేను అర్హుడనో కాదో నాకు తెలియదు. దానిని కాలమే నిర్ణయం చేయాలి. నేను పక్షపాతంగా ఉంటానా, నిష్పక్షపాతంగా ఉంటానా అని ఐదు సంవత్సరాల తర్వాత మీరు నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఖచ్చితంగా ఉంది. నా చిన్న వయస్సులోనే మా తండ్రి గారు మరణించడం వలన నాకు అవకాశం రావడం జరిగింది. నేను రాజకీయమే ఒక ప్రొఫెషన్‌గా తీసుకొని 27 సంవత్సరాల వయస్సులోనే అసంబ్లీకి రావడం జరిగింది. మొట్టమొదటి రోజు తెలుగుదేశం పార్టీకి చెందిన డిప్యూటీ లీడర్ మాట్లాడుతూ సభలో మా తండ్రి గారి గురించి, వారు చేసిన సేవల గురించి వారు మాట్లాడినప్పుడు, అసెంబ్లీలో చాలా గొప్ప బాధ్యతగా ఉన్నారని భావించాను. ప్రతిపక్ష నాయకుడు మా తండ్రి గారైన నల్లారి అమరనాథరెడ్డి గారి గురించి పొగుడుతూ మాట్లాడి, వారిలా నేను కూడా కావాలని వారు మాట్లాడినప్పుడు నేను చాలా గర్వపడ్డాను. అప్పటి నుంచి కూడా లెజిస్లేటివ్ ప్రొసీజర్స్ , లెజిస్లేటివ్ మ్యాటర్స్ అన్నా అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని భావించాను. ప్రజల అవసరాలు ఖచ్చితంగా ఈ అసెంబ్లీలో ప్రతిబింబించాలి. అందుకు మీ సహాయసహకారాలు కావాలి. మనము ప్రతి ఒక్కరం కూడా 2.5 లక్షల మంది జనాభాకు మనము వివిధ పార్టీల ఎమ్ ఎల్ ఏ లుగా ఎన్నుకోబడ్డాము. ప్రజలు పార్టీల పైన, మన పైన విశ్వాసం ఉంచి ఎన్నుకోవడం జరిగింది. వారి అవసరాలను ప్రతిబింబించే మాదిరిగానే ఖచ్చితంగా అసెంబ్లీ ఉండాలి. అసెంబ్లీ మంచి పద్ధతిలో జరుగుతోందా, లేదా అని మనమందరం విశ్లేషించుకోవలసిన అవసరం ఖచ్చితంగా ఉంది. గత ఇరువది ఐదు సంవత్సరాల నుండి నేను అసెంబ్లీని నేరుగా చూస్తున్నాను కాబట్టి, నాకు చాలా విషయాల్లో పరిజ్ఞానం ఉంది. ఏ విధంగా పద్ధతులను మార్చుతాము, ఏ విధంగా ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి అనేది మనమంతా కలసి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. సినిమా వారు చాలా మంది ఎలక్షన్స్ గెలిచి వచ్చారు. వారి బాషలో ఖచ్చితంగా ఒక మాట మాట్లాడాలి. ఓటరు మహాశయులు డైరెక్టర్ల లాంటి వారు. మనం ఎవరెవరము ఏ ఏ స్థానాలలో కూర్చోవాలో ఓటరు మహాశయులు నిర్ణయించారు. ఏ పార్టీ అధికారంలో ఉండాలి? ఏ పార్టీ ప్రతిపక్షంలో ఉండాలి? ఏ పార్టీ ఏమి చేయాలని ఓటరు మహాశయులు నిర్ణయించారు. కాబట్టి మనకిచ్చిన పాత్రల్ని మనం పోషించవలసిన అవసరం ఖచ్చితంగా ఉంది. లోక్‌సభ మొట్టమొదట స్పీకర్ మౌలంకర్ గాని, మా జిల్లాకు సంబంధించిన లోక్‌సభ స్పీకర్ అనంత శయనం అయ్యంగార్ గారు, నీలం సంజీవ రెడ్డి గారు అదే విధంగా ఇప్పటివరకు అసెంబ్లీ స్పీకర్లుగా పనిచేసిన 16 మంది స్పీకర్లు ప్రతి ఒక్కరూ తమ తమ మార్కును అసెంబ్లీ పై చూపించి వెళ్లడం జరిగింది. నేను ఖచ్చితంగా మంచి విషయాలను అన్నింటినీ

కూడా తీసుకుని, ఈ సభను ఖచ్చితంగా ప్రజలకు ఉపయోగకరంగా ప్రతిబింబించే విధంగా పనిచేయడానికి మీ సహకారం కోరుతున్నాను.
మ.1.50

కొందరు చాలా సూచనలు చేశారు. వాటన్నింటినీ మనసులో పెట్టుకుంటాను. ఖచ్చితంగా ఈ హౌస్‌ను అర్థవంతంగా ప్రజల కోసం నడిపేదానికి మనకు రూల్సు, బుక్స్ ఉన్నాయి. కాని బుక్‌లో ఉన్న రూల్సుకి ఇక్కడ జరిగేదానికి పూర్తి వ్యత్యాసం ఉంది. కొందరు సభ్యులు కోరిన విధంగా, ఈ సమావేశం తర్వాత బి.ఎ.సి. ఉంది, అందులో డిస్కస్ చేద్దాము. ఈ సమావేశంలో గాని, బడ్జెట్ సమావేశంలో గానీ ఒక రోజంతా ఈ సభ ప్రజలకు ఉపయోగకరంగా ఏ విధంగా చేయాలో, ఈ సభలో తీసుకునే నిర్ణయాలు ప్రజల అభీష్టాన్ని ఏ విధంగా ప్రతిబింబించాలో, ప్రజల ఆశలను ఆకాంక్షలను చర్చిస్తూ, వారు మన నుంచి ఏమి కోరుతున్నారో, మనం సభలో ఏ విధంగా ప్రవర్తిస్తున్నామో అనే విషయాలన్నీ ఒక రోజు పూర్తిగా ఈ హౌస్‌లో చర్చించుకుని, ఏ విధంగా హౌస్‌ను నడపాలి అనే దానికి మీ అందరి సహకారాన్ని నేను కోరుతున్నాను.

సభలో చాలా మంది సీనియర్లు ఉన్నారు. అందరిలోకీ సీనియర్ అశోక గజపతి రాజు గారున్నారు. నాకు ఆయన స్కూల్‌లో సీనియర్. పబ్లిక్ స్కూల్ నుంచి మొట్టమొదటగా లెజిస్లేటర్ అయిన వ్యక్తి. అదే విధంగా ఆరు సార్లు ఎన్నికైన వారున్నారు. ముఖ్యంగా ఈ హౌస్‌ను నడిపించడంలో ఖచ్చితంగా లీడర్ ఆఫ్ ది హౌస్ గా ముఖ్యమంత్రి గారి గైడెన్స్ కావాలి. అదే విధంగా అపోజిషన్ నాయకులు చంద్రబాబు నాయుడు గారి సహకారం ఖచ్చితంగా కావాలి. యువకులు చాలా మంది కొత్త వారు వచ్చారు. 18 సీట్లతో ప్రజా రాజ్యం పార్టీ వారు వచ్చారు. వారి సహకారం కూడా కావాలి. నాకు ఈ హౌస్‌లో ఒక ఆశ కనిపిస్తోంది. చాలా మంది మేము యువకులుగా ఉన్నప్పుడు ఏ విధంగా ఆలోచన చేశామో, ఈ హౌస్ ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని, మేము ఏ విధంగా ఆలోచన చేశామో, మన నియోజక వర్గంలో గాని, మన జిల్లాలో గాని, ప్రాంతంలో గాని ప్రజల సమస్యలను చర్చ చేసి వాటి ద్వారా పరిష్కార మార్గాలు కనుక్కోవాలని ఏ విధంగా అయితే ప్రజలు ఆశిస్తున్నారో అదే విధంగా పాజిటివ్‌గా ఈ హౌస్‌ను నడిపించడానికి నా శాయశక్తులా నేను ప్రయత్నం చేస్తాను. మీ అందరి సహకారం, సీనియర్ల సహకారం, జూనియర్ల సహకారం కోరుకుంటున్నాను. మీరు నా గురించి మాట్లాడిన దానికి నేను అర్హుడను అవునో కాదో నాకు తెలియదు. నాపై చేసిన ప్రశంసలకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ హౌస్‌ను అర్థవంతంగా నడిపే దానిలో నా శాయశక్తులా ప్రయత్నంచేస్తానని నేను మరో మారు మీ ద్వారా ప్రజలకు హామీ ఇస్తున్నాను. ఎటువంటి పక్షపాతంగాని, ఒక్క సెడుకు గాని లొంగే పరిస్థితి గాని ఉండదని మరో మారు మీకు హామీ ఇస్తున్నాను.

ఇంకో ప్రధాన అంశం. హౌస్ ఈ విధంగా జరగడానికి ఎవరైతే యువకులు ఉన్నారో వారికి మాట్లాడటానికి అవకాశాలు చాలా మందికి ఈ హౌస్‌లో లేకుండా పోయిన పరిస్థితి గత పది సంవత్సరాలుగా నేను చూస్తున్నాను. అటువంటిది లేకుండా ప్రతి యంగ్‌స్టర్ విషయంలో నాపై గురుతర బాధ్యత ఉంది. అధికార పార్టీలో గానీ, ప్రతి పక్ష పార్టీలో గాని, బ్యాక్ బెంచీలలో కూర్చున్న సభ్యులను కూడా కాపాడవలసిన బాధ్యత నా మీద ఉంది. ఆ విధంగా బ్యాక్ బెంచీలలో బుల్ డోజ్ కాబడుతున్న సభ్యులు,

వారు రూలింగ్ పార్టీ అయినా, అపోజిషన్ అయినా వారికి ఖచ్చితంగా అవకాశాలు ఇస్తాను. ఖచ్చితంగా మహిళలకు ఎక్కువ అవకాశం ఇస్తానని నేను మరో మారు మీకు తెలియజేస్తున్నాను.

మీరు నామీద పెట్టిన బాధ్యతను, గౌరవాన్ని కాపాడతానని, ఐదు సంవత్సరాల తర్వాత కూడా మీరు ఇదే విధంగా మాట్లాడే విధంగా నేను ప్రవర్తించేదానికి ప్రయత్నం చేస్తానని ప్రమాణం చేస్తూ మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

## ప్రకటన

### 1. సభా వ్యవహారముల సలహా కమిటీ సభ్యుల నియామకము గురించి

MR.SPEAKER ; I am to announce to the House that the following Members are nominated to the Business Advisory Committee which we are going to meet after half-an-hour.

1. Shri N. Kirankumar Reddy, Hon'ble Speaker — CHAIRMAN
2. Dr. Y.S.Rajasekhar Reddy, Hon'ble Chief Minister. — Member
3. Shri K. Rosaiah, Minister for Finance and Leg.Affairs. — Member.
4. Sri N. Raghuveera Reddy, Minister for Agriculture — Member.
5. Smt. P.Sabita, Minister for Home. — Member.
6. Sri N. Chandra Babu Naidu, Leader of Opposition. — Member.
7. Sri K. Chiranjeevi ,Leder of Praja Rajyam Party. — Member
8. Sri E.Rajender, Leader of TRS — Member
9. Sri Akbaruddin Owaisi, Leader of MIM — Member

- **<u>Special Invitees.</u>**

**10 S**ri P. Ashok Gajapathi RajuTDP Member

11. Sri G. Mallesh, CPI Member,

12.SriG.Kishan Reddy BJP Member

13. Sri Julakanti Ranga Reddy CPI(M) Member.

14. Sri Dr. Jayaprakash Narayan Lok Satta Member

15. Dr. Nagam Janardhana Reddy,TDP Member.

**2.** తెలుగుదేశం పార్టీని ముఖ్య ప్రతిపక్ష పార్టీగా గుర్తించుట గురించి

MR. SPEAKER : I am to announce to the House that Sri Nara Chandra Babu Naidu has been elected as Leader of the Telugu Desam Legislature Party as per the communication received by me . I recognize Telugu Desam Party as the main Opposition Party in the Assembly and its Leader Sri Nara Chandra Babu Naidu M.L.A. in recognition as the Leader of the Opposition of the House. I expect that I will get total cooperation from him.

Now the House is adjourned to meet again at 10-30 am on 5th June,. 2009.

Then the House adjourned at 1.55 p.m. to meet again at 10-30 am on Friday the 5th June, 2009.